నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం 21, జూన్ 2024




## బొగ్గు గనుల వేలం పాటలు ఆపాలి



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** గురువారం కలెక్టరేట్ లో జరిగిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి తుమ్మల మాట్లాడారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు పాయింట్స్ సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించమని కోరుతున్నాం శుక్రవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి ఇదే విషయం విన్నవించబోతున్నాం తెలంగాణ ప్రాంతంలో ఉన్న అతి ముఖ్యమైన, కొంగు బంగారం అయిన సింగరేణి సంస్థ భవిష్యత్తు కొనసాగాలంటే కొత్త గనులు రావడం తప్పనిసరి ఈ గనులను వేలంపాట ద్వారా కాక నేరుగా ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి కేటాయించమని అడుగుతున్నాం కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నికి చెందిన వారు కనుక ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అవసరమైతే ప్రధానమంత్రి తో అఖిలపక్షం ద్వారా కలవడానికి సహకరించాలని కోరుతున్నాం అఖిలపక్షం ద్వారా ప్రధానమంత్రిని మేము వేడుకోవటానికి సిద్ధంగా ఉన్నాం మా ప్రాంతం గనులు మాకు ఇవ్వండి అని అడగడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు అని అన్నార

# భావ స్వేచ్ఛకు భంగం కలగదు



- అందరికీ ఇళ్లు, విద్య, వైద్యం అందించడమే లక్ష్యం
- బి టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల ముగింపు సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, (సూర్య బ్యూరో:)** భావస్వేచ్ఛకు తమ ప్రభుత్వంలో భంగం కలగదని నిర్మాణాత్మకమైన విమర్శ అవసరమని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం టియూడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర నూతన అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీడియా భద్రత కోసం ఒక చట్టాన్ని తీసుకరావాలనే మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచనతో తాను ఏకీభవిస్తున్నానని, ఆ చట్టాన్ని తెచ్చేందకు కృషి చేస్తామని అన్నారు. పేదలందరికీ ఇల్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని విక్రమార్క పేర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు త్వరలోనే జరుగుతుందని హామీ ఇచ్చారు. జర్నలిజంలో యాజమాన్యాల ఆలోచనలు ఎలా ఉన్నా జర్నలిస్టు ఉన్నత ఆలోచనలతో నిజాలు రాయాలని ఆయన అన్నారు.

2వ పేజీలో...

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 20:** గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చింతకాని మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలు ఎంతమంది ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో స్టోర్స్ లో సామాగ్రి నిలువను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ప్రతిరోజు కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. పిల్లల ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రక్తహీనత, బలహీనంగా ఉన్న పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాలింతలకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం, సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పిల్లలతో పాటు నేలపై కూర్చొని, పిల్లలకు గేయాలు పడేలా, గేయాలకు అనుగుణంగా నృత్యం చేసేలా ప్రోత్సహించి, పిల్లలను చైతన్య పరిచారు. కలెక్టర్ పిల్లలతో మమేకమై కొద్దిసేపు సరదాగా గడిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నవారే ఉన్నతంగా ఎదుగుతారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా చింతకాని మండల నాయబ్ తహశీల్దార్ వీరభద్రనాయక్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, అంగన్వాడీ టీచర్లు, ఆయా తదితరులు ఉన్నారు.





## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



## ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్



2లో...

## ప్రజాహితం కోసం జర్నలిస్టులు పాటుపడాలి

**టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం, జూన్ 20 : ప్రజాహితం కోసం జర్నలిస్టులు పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఉషా హరి కన్వెన్షన్‌లో అమర్‌నాధ్ ప్రాంగణంలో గురువారం జరిగిన టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మహాసభల్లో రెండోరోజు గురువారం మంత్రి పాల్గొని ప్రసంగించారు. జర్నలిజం కత్తి మీద సాము లాంటిదన్నారు. నీతి నిజాయితీతో పనిచేసే ఎలాంటి ఇబ్బందులూ ఉండబోవన్నారు. జర్నలిస్టులు దారి తప్పితే సమాజానికే ప్రమాదకరమన్నారు. యాజమాన్యాలు ఒత్తిడి చేసినా వృత్తిలో నిఖార్సయిన జర్నలిస్టులు ఇంకా పని చేస్తూనే ఉన్నారన్నారు. రాజకీయ పార్టీల ఒత్తిళ్ల తో యాజమాన్యాలు ఆంక్షలు పెట్టినా మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్న జర్నలిస్టులు ఎంతో మంది ఉన్నారన్నారు. స్వాతంత్ర పోరాటంలో పత్రికల పాత్ర మరువలేనిదన్నారు.

2లో...

## రహదారుల నిర్మాణం నాణ్యతతో, నిర్ణీత కాలవ్యవధి లో పూర్తి చేయాలి : ఉప ముఖ్యమంత్రి భట్టి

**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ 20:** రహదారుల నిర్మాణం నాణ్యతతో, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఉపముఖ్యమంత్రి చింతకాని మండలంలో పర్యటించి, పలు బిటి రోడ్ల పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా చింతకాని మండలం నాగులవంచ వద్ద రూ. 550.00 లక్షల అంచనా వ్యయంతో నాగులవంచ నుండి పొలంపల్లి వరకు నిర్మించబోయే బిటి రోడ్డు నిర్మాణానికి, రూ. 675.00 లక్షల అంచనా వ్యయంతో నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం వరకు నిర్మించబోయే బిటి రోడ్డు పనులకు సీతంపేట వద్ద, రూ. 900.00 లక్షల అంచనా వ్యయంతో తిమ్మినేనిపాలెం నుండి పోలంపల్లి వరకు నిర్మించబోయే బిటి రోడ్డు పనులకు తిమ్మినేనిపాలెం వద్ద జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి శంఖుస్థాపనలు చేశారు.



ప్రభుత్వం గ్రామ గ్రామానికి రహదారి సౌకర్యం, గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో చేపట్టి, పూర్తి చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల రైతులకు న్యాయం చేస్తా

### పోడుదారులకు ఎమ్మెల్యే భరోసా

### సింగరేణిలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్20)పోడు భూముల రైతుల హక్కుల కోసం వారి పక్షావ పోరాటం చేసి వారికి న్యాయం చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. గురువారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్‌ల పంపిణి ని ఎమ్మెల్యే చేపట్టారు. 33 మంది లబ్ధిదారులకు రూ.33,03,828/%-% లను అందజేశారు. ఈసందర్భంగా తహసిల్దార్ సోమనబోయిన సంపత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కారేపల్లి మండలంలో ఎప్పటినుంచో పెండిరగ్‌లో ఉన్న అటవీ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయటానికి కార్యాచరణతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. ఏజెన్సీలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా పోడు సమస్యను పరిష్కరిస్తానన్నారు. గొడవలకు తావు లేకుండా ప్రజల సంయమనం పాటించాలని, పోడు సమస్య పరిష్కరించే బాధ్యత తనదేనన్నారు. 24వ తేదిన పోలీసు, ఫారెస్ట్ అధికారులు పోడు సాగుదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుందామని సూచించారు. సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా కల్పించటమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారు లందరికీ తులం బంగారం సైతం ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, ఎంపీడీవో జీ.సురేందర్, ఆర్‌ఐ లు సామినేని నరసింహారావు, జార్జ్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరిబాయి నందరాజ్, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్లు బానోత్ హీరాలాల్, కొత్తూరి రామారావు, పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, బానోత్ రాంమ్మూర్తి, మాజీ ఎంపీపీ బానోత్ దేవులా నాయక్, నాయకులు మేదరి వీరప్రతాఫ్,కడియాల సుధాకర్,బోడ సేట్‌రాం, దారావత్ వినోద్, ఈసాల నాగేశ్వరరావు, ఎండి.యాకూబ్ అలీ, ఎస్‌కె. గౌస్ పాషా,నునావత్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంబటి చిత్రపటానికి డిప్యూటీ సీఎం నివాళి



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు అంబటి వెంకటయ్య చిత్రపటానికి ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నివాళులర్పించారు .అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించినారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యం, మాజీ శాసన మండల సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,మండల కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున, ఆలస్యం బసవయ్య, అనగాని మంగారావు గౌడ్, కంభం వీరభద్రం ,నారగాని శ్రీనివాసరావు, ముత్తినేని వెంకటేశ్వరరావు, వెచ్చ మంగపతి రావు, కంభం వీరభద్రం ,ఎంపీటీసీ సభ్యులు కంభం సరోజిని,ఎల్లంపల్లి సతీష్ ,ఆలస్యం శంకర్,నెల్లూరు రమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబటి సైదేశ్వర రావు, నెల్లూరు రమేష్ ,అంబటి వెంకటి ,అంబటి సత్యనారాయణ, వివిధ గ్రామాల పాస్టర్లు, గ్రామస్తులు గింజుపల్లి బాలకృష్ణ , బైరు వెంకటేశ్వర్లు, కందిమల్ల రవి , అనగాని ఎల్లయ్య ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,కుటుంబ సభ్యులు అంబటి శరత్ బాబు, రాజేంద్రప్రసాద్ ,పద్మ, శ్రీ లక్ష్మి పునీత్ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు కృషి చేయాలి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** నులి పురుగుల నివారణకు అందరు కృషి చేయాలని తహసిల్దార్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చందన, డాక్టర్ శిరీష పిలుపునిచ్చారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినం లో భాగంగా కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల లలో ఉన్న పిల్లలకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి, సిహెచ్ఓ సుధారాణి, హెచ్ ఈ ఓ దూప్ సింగ్, హెల్త్ అసిస్టెంట్ తిరుమలయ్య ఏఎన్ఎంలు, ఆశలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పండితాపురం పశువుల సంత వేలం పాట వాయిదా

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనే అతిపెద్ద పశు వుల సంతగా పేరుగాంచిన పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను అధికారులు వాయిదా వేశారు. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట 9 నెలలకు గురువారం నిర్వహించారు. ముందుగా కనీస మద్దతు ధర ప్రకటించకుండా వేలం పాట ప్రారంభించడంతో పదివేల రూపాయలు నుండి ప్రారంభమైన వేలంపాట ఒక కోటి 30 లక్షలకు భూక్యా వీరన్న పాడారు. కనీస ప్రభుత్వ మద్దతు ధర ఒక కోటి 84 లక్షల 70,646 రూపాయలు రాలేదని అధికారులు సంత వేలం పాటను వాయిదా వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ సీఈవో టీ నాగలక్ష్మి, ఎంపీడీవో జి రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, రఘునాధపాలెం మండలాల పంచాయతీ ఆఫీసర్లు జీవి నారాయణ, రాజారావు, శ్రీనివాస్ రెడ్డి, కొమినేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ, మండలంలోని వివిధ పంచాయతీల కార్యదర్శులు అనిల్ కుమార్, రాజేష్ ,సురేష్ ,రమేష్, శివ కోటేష్, బూడిదంపాడు కార్యదర్శి వెంకటేశ్వర్లు పలువురు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేను సన్మానించిన ఎంపీపీ దంపతులు ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్20)వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను కారేపల్లి మండల ఎంపీపీ మాళోత్ శకుంతల కిషోర్ దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గురువారం కళ్యాణ లక్ష్మి చెక్‌ల పంపిణిలో భాగంగా మొదటి సారి కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంకు వచ్చిన సందర్బంగా లో ఎమ్మెల్యేను ఎంపీపీ దంపతులు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ పాల్గన్నారు.

## సింగరేణిలో ఘనంగా టోనీ జన్మదిన వేడుక..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్20)మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) జన్మదిన వేడుకను గురువారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేదరి వీరప్రతాఫ్(టోనీ) తో కలిసి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కేక్ కట్ చేశారు. టోనీకి ఎమ్మెల్యే,మండల ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకుడ్కైన మేదరి వీరప్రతాఫ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కారేపల్లిలో ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. టోనీ లాంటి యువకులు రాజకీయల్లో రావాలని ఆకాంక్షించారు.

# మహాసభల్లో 10 తీర్మానాలు ఆమోదం

**మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి**

**ఉర్దూ పత్రికలను ప్రోత్సహించాలి**

**చిన్న పత్రికలను ఆదుకోవాలి**

**జర్నలిస్టుల అవార్డులను పునరుద్ధరించాలి**



**ఖమ్మం, సూర్య బ్యూరో :** టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో పది తీర్మానాలను ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని టియూడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజిత ప్రవేశపెట్టారు. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలనే తీర్మానాన్ని యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కె.రంగాచారి ప్రవేశపెట్టారు. వర్కింగ్ జర్నలిస్ట్స్, యాక్ట్‌ను, వేజ్ బోర్డును పునరుద్ధరించాలనే తీర్మానాన్ని యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంపత్ ప్రవేశపెట్టారు. వృత్తికమిటీలను పునరుద్ధరించాలనే తీర్మానాన్ని యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రవేశపెట్టారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలనే తీర్మానాన్ని వరంగల్‌కు చెందిన రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు వి.రమణ ప్రవేశపెట్టారు. గ్రామీణ విలేకరులకు వేతనాలు చెల్లించాలనే తీర్మానాన్ని గోదావరి ఖనికి చెందిన యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వంశీ ప్రవేశపెట్టారు. ఉర్దూ పత్రికలను ప్రోత్సహించాలనే తీర్మానాన్ని యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి ప్రవేశపెట్టారు. చిన్న పత్రికలను ఆదుకోవాలనే తీర్మానాన్ని వరంగల్‌కు చెందిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ విద్యాసాగర్ ప్రవేశపెట్టారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలనే తీర్మానాన్ని వరంగల్ జిల్లా అధ్యక్షులు జి.మధు గౌడ్ ప్రవేశ పెట్టారు. జర్నలిస్టుల అవార్డులను పునరుద్ధరించాలనే తీర్మానాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేంద్ర కుమార్ ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

# ప్రపంచానికి జ్ఞానం నేర్పేవి పత్రికలే..

**జర్నలిస్టులకు కనీస వేతనాలు ఇవ్వాలి**

**టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మహాసభల్లో కూనంనేని**



**ఖమ్మం, సూర్య బ్యూరో :** పత్రికలు ప్రపంచానికే జ్ఞానం ఇస్తాయని, అలాంటి బృహత్తరమైన వ్యవస్థలో పనిచేసే జర్నలిస్టులకు కనీస వేతనం ఇచ్చేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఖమ్మంలో నగునూరి శేఖర్ అధ్యక్షతన జరుగుతున్న టియుడబ్ల్యూజె రాష్ట్ర మూడవ మహాసభల్లో రెండో రోజు గురువారం ఆయన పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టు వృత్తిలో ఉన్న వ్యక్తులు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. గ్రామీణ జర్నలిస్టు నుంచి పట్టణాల్లో పని చేస్తున్న వారి వరకు ఇల్లు, వైద్యం అందించాలని, ఆ విధంగా ప్రభుత్వాలు ఆలోచించాలని ఆయన సూచించారు. ఉండీ లేని జీతాలతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ తమ జీవితాలు గడుపుతున్నారని అన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో ఉందని, ఎన్డి టీవీ లాంటివే మూసేసే పరిస్థితులు వచ్చాయని, నిజాలను నిజాయితీగా రాసే జర్నలిస్టులపై దాడులు కూడా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఇబ్బందులను తట్టుకొని సురవరం ప్రతాపరెడ్డి వంటి జర్నలిస్టు యోధులను ఆదర్శంగా తీసుకొని ఆ వారసత్వాన్ని ప్రస్తుత జర్నలిస్టులు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్ట్ అధ్యయనం పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా తాను విశాలాంధ్ర దినపత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేసిన రోజులను, తన గురువు రాఘవాచారి, శ్రీనివాస్‌రెడ్డిలను ఆయన గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల కోసం సాగే పోరాటంలో తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సభలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి విరాహత్ అలీ, జాతీయ నాయకులు అమర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ పాల్గొన్నారు.

# 10 రోజులల్లో ఇళ్లస్థలాల సమస్యకు పరిష్కారం

**కలెక్టర్‌ను కలిసిన టియూడబ్ల్యూజె(ఐజెయు) నేతలు**



**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఖమ్మం జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం 147 జిఓ ప్రకారం జర్నలిస్టు హౌజింగ్ సొసైటీకి కేటాయించిన భూమిని పది రోజుల్లో సొసైటీకి అప్పగిస్తామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రక్రియ వేగంగా జరుగుతుందని ఆయన తెలిపారు. గురువారం జర్నలిస్ మ్యూచివల్ ఎయిడెడ్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, టియూడబ్ల్యూజె ఐజెయూ నేతృత్వంలో ప్రతినిధులు కలెక్టర్‌ను కలిశారు. ప్రభుత్వ జిఓ తదనంతరం పరిణామాలను ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. అన్ని విషయాలనూ సానుకూలంగా విన్న కలెక్టర్ జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీకి ప్రభుత్వ జిఓ ప్రకారం 23.2 ఎకరాల భూమిని త్వరలోనే అప్పగించనున్నామని అన్నారు. సొసైటీ కోరిక మేరకు ప్రత్యామ్నాయ భూమిని ఇచ్చేందుకు రెవెన్యూ పరంగా సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు యూనియన్ మేమెంటోను నేతలు అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, కె.విరాహత్ అలీ, ఉపాధక్షులు కె.రాం నారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా నాయకులు మాటేటి వేణుగోపాల్, కృష్ణమురారి, నలజాల వెంకట్రావ్, ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, హిందూ శ్రీధర్, మైసా పాపారావు, శ్రీనివాసరావు, శివానంద, మోహిద్దీన్, నామా పురుషోత్తం, తాళ్లూరి మురళీ, జనార్దనా చారి, కెవి, ఏలూరి వేణు, మేడి రమేష్, కళ్యాణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ ఛైర్మన్‌ను కలిసిన కలెక్టర్



**ఖమ్మం, సూర్య బ్యూరో :** రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డిని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గురువారం ఉదయం ఉషాహరి కన్వెన్షన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భగా పూలబొకేను అందించారు. అనంతరం పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు అకాడమీ ఛైర్మన్ సూచించారు. పది రోజుల్లో ఇళ్లస్థలాలను అందచేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

# టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

**రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విరాహత్ ఆలీ, కె.రాం నారాయణ**



**ఖమ్మం, సూర్య బ్యూరో :** టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గాన్ని మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలోనే రాష్ట్ర అధ్యక్షుడిగా కె.విరాహత్ అలీని ఎన్నుకున్నారు. ఖమ్మంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహాసభల్లో మిగతా కమిటీని ఎనుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు ముగ్గురు, కార్యదర్శులు ముగ్గురిని, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా 16 మందిని ఎన్నుకున్నారు. అధ్యక్షులు : కె.విరాహత్ అలీ ఉపాధ్యక్షులు : 1. గాడిపల్లి మధు (వరంగల్), 2. ఎంఏకె ఫైసల్(సంగారెడ్డి), 3. బి.సంపత్‌కుమార్(పెద్దపల్లి) ప్రధాన కార్యదర్శి : కె.రాంనారాయణ(ఖమ్మం) కార్యదర్శులు : 1. కె.శ్రీకాంత్‌రెడ్డి(సంగారెడ్డి), 2. జి.మధుగౌడ్(వనపర్తి), 3. వి.యాదగిరి(హైదరాబాద్) కోశాధికారి : ఎం.వెంకట్‌రెడ్డి (మేడ్చల్) కార్యవర్గసభ్యులు : ఎం.వేణుగోపాలరావు(ఖమ్మం), పి.వేణుమాధవరావు (హన్మంకొండ), ఆర్.ప్రకాష్‌రెడ్డి(మంచిర్యాల), ఎం.కర్ణయ్య(నాగర్ కర్నూల్), జి.శ్రీనివాస్‌శర్మ(మెదక్), పి.ప్రభాకర్‌రెడ్డి(నల్గొండ), సయ్యద్ అబ్దుల్ లతీఫ్(కామారెడ్డి), జె.సురేందర్‌కుమార్(జగిత్యాల), ఏ.రవీందర్(కరీంనగర్), ఏ.రాజేష్(హైదరాబాద్), కె.రాజిరెడ్డి(సిద్ధిపేట), సయ్యద్ గౌస్ మోహియుద్దీన్(హైదరాబాద్), కె.అనిల్‌కుమార్ (హైదరాబాద్), చలసాని శ్రీనివాసరావు(సూర్యాపేట), కంకనాల సంతోష్(హన్మకొండ), గుడిపెల్లి శ్రీనివాస్(రంగారెడ్డి).

# టియుడబ్ల్యూజే ఐజేయూ నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సూర్య బ్యూరో చీఫ్



**ఖమ్మం, సూర్య బ్యూరో ::** గురువారం ఖమ్మం లో జరిగిన టియూడబ్యూజే ఐజెయూ తెలంగాణ రాష్ట్ర సభలలో నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకీగ్రీవంగా ఎన్నుకోబడిన కట్టెకొల.రాంనారాయణ ని సూర్య బ్యూరో చీఫ్ పసుపు లేటి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో జిల్లా స్టాఫర్ పగడాల మధు,స్టాఫర్ మేడి రమేష్ , సబ్ ఎడిటర్ కిరణ్ కుమార్ వున్నారు.

# కార్యాలయాలు శుభ్రంగా ఉంచాలి..

-ధరణి ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించాలి..
-ఆదర్శ పాఠశాల పెండింగ్ పనులు పూర్తి చేయాలి..
-మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్..











అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్న్యూస్)- ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయానికి వచ్చేవారికి సానుకూల శక్తి పెంపొందించే విధంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలనాధికారి, కలెక్టర్ జితేష్ వి పటేల్ ఐఏఎస్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించారు. తహశీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గదిని తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పనికిరాని చెత్తను తీసివేయాలని అధికారులకు సూచించారు. ధరణి ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ లేకుండా నివేదికను పంపించాలన్నారు. ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి ఉపాధి హామీ కూలీలకు పేమెంట్లు పెండింగ్ లేకుండా ఉండాలని, మాస్టర్లు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పేమెంట్లు చేయాలన్నారు. వారంలో ఒకరోజు కార్యాలయాన్ని శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఏకరూప దుస్తులపై ఆరా తీసి, టీచింగ్ పేమెంట్లో పెండింగ్ లేకుండా మహిళా సంఘాలకు చెల్లించాలని, బట్టల కూడుతున్న మహిళలకు ఆదినాధన పరికరాలు అందించాలని, మహిళా సంఘాలు అభివృద్ధి చెందే విధంగా ఎంపీడీవో పర్యవేక్షణ చేయాలన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఎంపీఓ సబ్నా, ఎంఈఓ సత్యనారాయణతో రివ్యూ సమావేశం నిర్వహించి మండల సమస్యల గురించి చర్చించారు. అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని మన ఊరి మనబడికి ఎంపికైన పాఠశాలలో బిల్లులు పెండింగ్ ఉన్నాయని ఆ బిల్లులు చెల్లించాలని కలెక్టర్ దృష్టికి కాంట్రాక్టర్ తీసుకువెళ్లగా సంబంధిత శాఖ అధికారులు వెంటనే నివేదిక తయారుచేసి పంపాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని బాలాజీ దేవాలయ భూముల్లో పామాయిల్ సాగు చేయడానికి అనుమతులు ఇవ్వాలని, అన్నపరెడ్డిపల్లి నూతన మండలానికి శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలు లేక ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, నూతన భవనాలు నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ నాయకుడు చల్ల పుల్లయ్య వినతిపత్రంలో పేర్కొని కలెక్టర్కు అందజేశారు. అనంతరం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుంపెన కాలనీ ప్రాథమిక పాఠశాల, మద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని , విద్యార్థులు త్రాగడానికి ఆర్ఓఆర్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని అధికారుల్ను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాల్లో వేప, ములగ, మామిడి మొక్కల్ను పెంచే విధంగా కార్యాచరణ ఉండాలని ఎంఈఓ సత్యనారాయణ ను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకుంటూ పచ్చదనంతో విరజిల్లాలన్నారు. ఈ కార్యక్రమాల్లో అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ మండలాల తాసిల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్, బి సంధ్యారాణి, ఎంపీడీవోలు కావూరి మహాలక్ష్మి, బి అశోక్, పంచాయతీ రాజ్ ఈఈ సత్యనారాయణ సిడిపిఓ నిర్మల జ్యోతి మండల వ్యవసాయ శాఖ అధికారులు జి అనూష, జి వినయ్, మండల వైద్యశాఖ అధికారులు కె ప్రియాంక, క్టే తనుజా, ఏపిఎం సంతోష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - జాతీయ నులిపురుగుల కార్యక్రమం పాల్వంచలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యం, విద్య మీద శ్రద్ధ వహించాలని ప్రతి ఒక్కరూ శుభ్రత, పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా జెడ్పీ చైర్మన్ కె. చంద్రశేఖర్ ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ చదువుకొని దేశం కొరకు పాటుపడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 200 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో వి.విజేత, పి దుర్గా, జె దుర్గ, ఎన్.క్రాంతి బి నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ తరపున ఇంచార్జి డిఎం. అండ్ హెచ్ఓ డాక్టర్ ఎల్ భాస్కర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ .డాక్టర్ సుకృత, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధువరన్, డాక్టర్ బాలాజీ, సిహెచ్ ఓ నాగభూషణం, డిప్యూటీ డెమో, ఎండి ఫయాజ్ మొహిద్దీన్, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు వినతి పత్రం అందజేత





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలో ఉన్న 31 పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం గండుగులపల్లి లోని ఎమ్మెల్యే నివాసం వద్ద వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు పంచాయతీ కార్మికుల ఊసే తేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ క్రమంలోనే గతంలో 34 రోజులు సమస్యలపై దీక్షలను చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు ఇచ్చిన హామీ ప్రకారం దీక్షలను విరమింప చేసి పల్లె గ్రామాలను సైతం నిత్యం శుభ్రపరుస్తూ ప్రజలకు సేవ చేస్తూ అర్ధాకలితో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య గ్రామపంచాయతీ కార్మికులు మాత్రమే పట్టణాలలో పల్లెల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ఈ పంచాయతీ కార్మికుల వేతనాలను పెంచి, ఆరోగ్య భద్రత కల్పించాలని, ప్రతి పంచాయతీ కార్మికులకి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించి, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్ లను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ, సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంత, నల్ల ప్రసాద్, జాన్ బి, నక్కా నాగమణి, శ్రీమన్నారాయణ, గొర్రెపాటి బసవయ్య, ప్రభాకర్, సహదేవుడు, ఉదయ్, మహేష్, మండల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గురువారం టేకులపల్లి మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో జి.రవీంద్రరావుకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మూడు బిచ్చు, మండల కార్యదర్శి సరికొండ నాగేశ్వరరావు లు మాట్లాడారు. నిత్యం గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ,ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు, ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం, మూలంగా కార్మిక కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ 27 వేలు ఇవ్వాలని, ఆదివారం సెలవు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని ,కార్మికుల అందరికీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.అన్నాజీ ,కె.ఎర్రయ్య, ప్రసాద్, బాలాజీ, మహేష్ ,యశోద, తార్య ,లింగ ,సంపత్ ,సురేష్ ,నెహ్రూ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో, మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండ్ జోల్ మాత్రలను మింగించారు. తొలుత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు పాఠశాలల ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. పాఠశాలల ఆవరణంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నులిపురుగుల నివారణ మాత్రలు మింగడం వలన ఎన్నో అనారోగ్య సమస్యల నుండి బయట పడవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే విద్యార్థిని విద్యార్థులకు పార్టీ పుస్తకాలు, ఏకరాపు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మణిదీప్, పట్వారి గూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి దివాకర్, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జాను నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆరోగ్య సిబ్బంది, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల మందులు వేసుకోవాలి

**- నులిపురుగుల పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి**
**- జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల మందులను వేసుకోవాలని చంద్రుగొండ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి అన్నారు. గురువారం నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మందులను విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమాన్ని జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వలన పిల్లల్లో ఎదుగుదల, పోషణ విలువలు గణనీయంగా తగ్గుతాయని. దీంతో పిల్లల్లో చదివే శక్తిని కోల్పోవడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలందరూ నులిపురుగుల మందులు వేసుకునే చూడాలన్నారు. ఈ సందర్భంగా మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజా మాట్లాడుతూ పిల్లలు వార్మ్ ఇన్ఫెక్షన్లు (నులిపురుగుల) బారిన పడటం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనమైన, మానసిక శారీరక, అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి 2015లో భారత ప్రభుత్వం 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగులను తొలగించడానికి నిర్ణీత రోజును ప్రకటించి ఆ రోజున అంగన్‌వాడీ, పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రారంభించింది. 1-19 సంవత్సరాల మద్య వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల మందులు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు (బాబు), పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాజీద్, హెల్త్ సూపర్వైజర్ ఇమామ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలలో నులిపురుగుల సమస్యను నిర్మూలించాలి





**– జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు**

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– పిల్లలలో నులిపురుగుల సమస్యను నిర్మూలించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు అన్నారు.గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూల కార్యక్రమాన్ని మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ హై స్కూల్ లో అయన ప్రారంభించారు. ఈ సందర్భమగా అయన మాట్లాడుతూ పిల్లలకు డివామింగ్ కు సంబంధించిన టాబ్లెట్లను వేసి పిల్లలు ఎప్పుడూ చేతి గోర్లను కత్తిరించుకొని పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా పరిశుభ్రమైన మంచినీటిని త్రాగాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వాణి నులిపురుగుల ఉత్పత్తి, నివారణ, ఆరోగ్య పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షురాలు బాధావత్ శాంతి, డాక్టర్ నేహా అంబ్రీన్, సిహెచ్ఓ జ్యోతి, ఎంపిఓ గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వై చెన్నకేశవ, ఎంపీటీసీ పరమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ,హెచ్ ఈ ఓ కే వెంకటేశ్వర్లు, హెచ్ఎస్ పూర్ణ రావు, హెచ్ వి చంద్రకళ, ఏఎన్ఎం పి రాణి, ఆశాలు ఎం మనీలా, బి లక్ష్మి, జె జయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండాజోల్ టాబ్లెట్స్ వేయడం జరిగినది.

# సన్న కారు రైతులను లాభదాయక సాగు పద్ధతులపై ప్రోత్సహించాలి



**–జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – సన్న కారు రైతులను లాభదాయక సాగు పద్ధతులపై ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సన్నకారు రైతులతో కొత్త తరహాలో వ్యవసాయం చేయించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచే దిశలో వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని కోరారు.మునగ సాగు ద్వారా, మునగ కాయలు పండించి ఒక ఎకరంలో వరి సాగు కన్నా అధిక ఆదాయం సాధించవచ్చని, ప్రతి వ్యవసాయ అధికారి కనీసం ఒక రైతును ఆ దిశలో ప్రోత్సహించాలని ఆదేశించారు. మునగ సాగు ఒక ఎకరంలో చేపట్టి, వాటికి నీటి సరఫరాకై నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని, మునగ చెట్లు నాటుటకు గుంటలు, నీటి కుంటలు తవ్వుటకు ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం సాయం చేస్తుందని, మునగ చెట్లకు రక్షణగా చుట్టూ టేకు చెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నీటి కుంటలలో అజోల్ల నాచు పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చని, అలాగే నీటి కుంటలలో కొర్రమీను పిల్లలను వేసి వాటి పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు. వరి సాగు రైతులకు అంతగా లాభదాయకం కాని పరిస్థితుల్లో ఆయిల్ ఫామ్ అంతర్ పంటగా వేసుకోవచ్చని,



ఆయిల్ ఫామ్ మొక్కల మధ్య అరటి సాగు చేసుకోవచ్చని, తెలిపారు.తేనెటీగల పెంపకం చేపట్టడం ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు చేసేలా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా మార్కెట్ అధికారి సునీత, జిల్లా విత్తన అభివృద్ధి సంస్థ అధికారి బిక్షం, ఏడిఏ రవికుమార్, ఏవో దీపక్, మండల వ్యవసాయ అధికారులు, మండల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 23న మహబాద్‌లో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**–జె.సీతారామయ్య.**

ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్)– బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు ఉరితాళ్లుగా పరిమనించే ప్రమాదం ఉన్నందున వాటిని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 23న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వర్లు తదితర నేతలు రానున్నారని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసిన మోడీ ప్రభుత్వం 2019లో నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని ఇవి కార్మికులకు అత్యంత ప్రమాద కరమైనవని,నాలుగు లేబర్ కోడు లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు,సమ్మెలు నిర్వహించాయని అయినప్పటికీ మోడీ ప్రభుత్వం మొండిగా బిల్లు పాస్ చేసిందని 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా రాష్ట్రాల గొంతు విప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక ప్రయోజనాల రీత్యా నాలుగు లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయబోమని ప్రకటించాలని, నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో తీర్మాణం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య డిమాండ్ చేశారు. లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయవద్దని డిమాండ్ చేస్తూ 23న మహబూబాబాద్ లో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సులో అసంఘటిత సంఘటిత రాష్ట్రంలోని కార్మికులందరూ హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.1885లో 8 గంటల పనిని కార్మిక వర్గం పోరాడి సాధించిందని, ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేగా గుర్తింపు పొందని నేడు మోడీ ప్రభుత్వం దేశంలో 12 గంటల పనిదినాన్ని తీసుకురావడం వేతనాలు, యూనియన్ పెట్టుకునే హక్కు, బోనసు, సౌకర్యాలు తదితర కార్మిక హక్కులను కాలరాచి వేస్తూ లేబర్ కోడులను తీసుకు రావడం కార్మికులకు ఉరితాడు లాంటివని అన్నారు. కేవలం యాజమాన్యాలు దోపిడి వర్గాలు ప్రధానంగా కార్పొరేట్ శక్తుల కాళ్ళ మీద పడేందుకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేసేందుకు మాత్రమే నాలుగు లేబర్ కోడులు తీసుకువచ్చారని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. రాసుద్దీన్, నాయకులు, కొండపల్లి శ్రీనివాసు, రావూరి ఉపేందర్, ఏ.మహేందర్, సాయి,సాంబ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ప్రభుత్వం ఉన్నా.... రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పట్టించుకునే నాధుడే లేడు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. మండల కేంద్రంలో ఉన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పట్టించుకునే నాధుడే లేడు. గత ఏడు సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని రోడ్లు వెడల్పు చేసే క్రమంలో పట్టణంలోని ప్రధాన సెంటర్లో ఉన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రోడ్ల పనులకు అడ్డంగా ఉందని సంత బజార్ లో ఉన్న కాళీ స్థలంలోకి మార్చారు. రోడ్లు పూర్తి అయి ఆరు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రధాన సెంటర్లో ఆవిష్కరించడానికి ఎవరో కృషి చేయకపోవడం పట్ల స్థానికంగా ఉన్న కొందరు రాజీవ్ గాంధీ అభిమానులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజీవ్ గాంధీ జయంతికి వర్ధంతి లకు చిత్రపటాలను పెట్టి పూలమాలలు వేస్తున్నారు కానీ మండల కేంద్రంలో ఉన్న విగ్రహాన్ని మాత్రం ప్రధాన సెంటర్ లో ఆవిష్కరించడానికి ఎవరు ముందుకు రాకపోవడం దురదృష్టకరం ఈ దిశలోనే స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అయినా పట్టించుకోని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రధాన సెంటర్ లో ఆవిష్కరణ చేస్తే మాజీ ప్రధాని దేశం కోసం ప్రాణాలు అర్పించిన, రాజీవ్ గాంధీ కి అందించే నిజమైన ఘన నివాళి అవుతుందని పలువురు తెలుపుతున్నారు.



# సింగరేణి బొగ్గు గనుల వేలంపాటలను విరమించుకోవాలి

- ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం తగదు
- టైల్స్ వర్కర్స్ యూనియన్ నుండి రాం సింగ్ ను బహిష్కరించే హక్కు ఎవరికీ లేదు
- ఈనెల 23న ఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి
- ఐఎఫ్టియు అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆరేళ్ల కృష్ణ, కే విశ్వనాథం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు పరం చేసే ఆలోచనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్తి చెప్పి ఈనెల 30న జరగనున్న వేలం పాటలను రద్దు చేయాలని భారత కార్మిక సంఘాల సమస్య (ఐఎఫ్టియు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కే. విశ్వనాథం లు డిమాండ్ చేశారు. గురువారం నాడు ఇక్కడికి సమీపంలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక హక్కుల సాధనకై ఐఎఫ్టియు ఉద్యమాలను నిర్మిస్తున్నదని, సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక హక్కులకై నిరంతరం పోరాటాలను నిర్వహిస్తున్నదని వారు పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గానికి ఉపయోగపడే 44 చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా మార్చడం జరిగిందని, దీని మూలంగా కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు కూడా పోయిందని వారన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తూ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం జరుగుతుందని రైల్వే, బ్యాంకింగ్, ఎల్ఐసి, విమానయానం, డిఫెన్స్, రక్షణ విభాగాలను ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసే ఆలోచనలో ఉన్నారని వారన్నారు. సింగరేణి యజమాన్యం అండర్ గ్రౌండ్ బావులను తవ్వి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

–రామ్‌సింగ్‌ను బహిష్కరించే హక్కు ఎవరికీ లేదు

ఐఎఫ్టియు అనుబంధ సంస్థ తెలంగాణ టైల్స్ వర్క్ యూనియన్‌లో బాధ్యతాయుతంగా పనిచేస్తున్న బి .రామ్ సింగ్ ను బహిష్కరించే హక్కు ఎవరికీ లేదని ఆరేళ్ల కృష్ణ, కే విశ్వనాథం లు అన్నారు. టైల్స్ వర్కర్ యూనియన్ వ్యవస్థాపకులు ముక్తార్ పాషా తోపాటు కార్మిక హక్కుల సాధనకై అనేక ఉద్యమాల్లో రామ్ సింగ్ పాల్గొన్నారని, ఇలాంటి వ్యక్తిపై అవాస్తవ ఆరోపణలు చేసి బహిష్కరిస్తున్నామని ప్రకటించడం సరి అయింది కాదని వారన్నారు. ఇప్పటికీ అనేకమంది టైల్స్ వర్కర్స్ కార్మికులు రామ్ సింగ్ వెంటనే ఉన్నారని, కొందరు కార్మిక నాయకులు చేస్తున్న నీచమైన పనులు రామ్ సింగర్ కు తెలుసునని, అవి ఎక్కడ బయటపడి పోతాయోనని భయపడి రాంసింగ్ ను వదిలించుకోవాలని చూస్తున్నారని అన్నారు.

# అక్షరం విలువను గుర్తించిన రామోజీరావు చిరస్మరణీయుడు

**-ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– అక్షరం విలువను గుర్తించి ఆ అక్షరంతోనే సమాజ గతిని మార్చేందుకు తుదిశ్వాసవరకు కృషిచేసిన రామోజీరావు చిరస్మరణీయుడని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని మార్గదర్శిని చిట్ ఫండ్స్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన రామోజీరావు సంతాప సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడాతూ సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించిన రామోజీ రావు తన కృషి, పట్టుదలతో మహెూన్నతమైన వ్యక్తిగా ఎదిగారని, ఎంచుకున్న ప్రతిరంగంలోనూ అత్యున్నత స్థాయికి ఎదగడం ఆయనకే సొంతమన్నారు. సినిమా, పత్రికా, టివి రంగాల్లో రామోజీ రావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు గర్వకారణమని, తెలుగువాడి సత్తాను ప్రపంచానికి చాటిన రామోజీరావు లేని లోటు తీరనిది, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరు తమ రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్ ఫండ్స్ బ్రాంచ్ మేనేజర్ సునీత, సిబ్బంది సత్యనారాయణ, అచ్యుత్ రావు, శ్రీధర్, సత్యనారాయణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల తరపున సిపిఎం పోరాటాలు ఆందోళనలు

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**



బూర్గంపాడు సూర్య(మేజర్ న్యూస్) – ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం ప్రజల తరపున సిపిఎం పోరాటాలు, ఆందోళనలు నిర్వహించాలని, ఇందుకు పార్టీ శ్రేణులు సంసిద్ధత కలిగి ముందుకు సాగాలని సిపిఎం రాష్ట్ర కమిటీ స భ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులు బూర్గంపాడు మండల కేంద్రంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ విశిష్టత క్లాస్ చెప్పారు.ఉదయం, సాయంత్రం పార్టీ నిర్మాణం, కర్తవ్యాలపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ వివరించారు. ఈ దేశంలో సామా న్య ప్రజలు బతికే పరిస్థితి లేదని పేర్కొన్నారు. వ్యవ సాయ కార్మికులు, రైతులు, కార్మిక వర్గం పై పెద్ద ప్రమాదం మంచుకొస్తుందని అన్నారు.నిరంతరం ప్రజల తర ఫున సిపిఎం కార్యకర్తలు, నాయకులు, పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో పెట్టుకున్న దరఖా స్తులు సక్రమంగా అధికారులు ఆన్లైన్ చేయకపోవటం వల్ల బూర్గంపాడు మండల ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ఆ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గా సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన, బయ్యా రాము,ఎస్ కే అబిధా,అజయ్ కుమార్,పాండవుల రామ నాథం, రాయల్ వెంకటేశ్వర్లు,కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ, నిమ్మల అప్పారావు, పాండవులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్కా విక్రయదారులపై కేసు నమోదు.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఇటీవల ప్రభుత్వ నిషేధించిన మత్తు పదార్థాలైన అంబర్, గుట్కా పాన్ మసాలా లను కొందరు అక్రమంగా అమ్మకాలు జరుపుతుండగా వారిపై స్థానిక పోలీసులు దాడి చేసి గురువారం ఇరువురి వద్ద సుమారు రూ 12వేల విలువగల అంబర్ ప్యాకెట్లు పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలో మరికొంతమంది గుట్కా వ్యాపారం నడిపిస్తున్నట్లు సమాచారం ఉందని వారిపై నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా నిషేధిత గుట్కాలను విక్రయించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేని ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) – పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ గత మూడు రోజుల క్రితం పరమపదించారు. ఈ సందర్భంగా మల్లెల మడుగు కాంగ్రెస్ పార్టీ నాయకులు మణుగూరులోని వారి స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యేను పరామర్శించి స్వర్గీయ రాములమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సురకంటి వెంకటరమణారెడ్డి, రాగం మల్లయ్య, మనాది వెంకన్న, సూర్య విలేకర్ నెహ్రూ, పర్వతనేని నరేష్, పాణ్యంనేని బ్రహ్మనాయుడు, దేపంగి వెంకటరమణ, మహేష్, మల్లెల మడుగు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**– జే కే ఓ సి ప్రాజెక్టు అధికారి బోల్లం వెంకటేశ్వర్లు**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–ఉద్యోగులు సమయపాలనను పాటిస్తూ సకాలంలో విధులకు హాజరు కావాలని స్థానిక జెకె ఓసి ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు అన్నారు. మధ్యాహ్న భోజన విరామం తరువాత సకాలంలో తిరిగి విధుల్లో చేరాలని, యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, యంత్రాల పనిగంటలు పెంచి బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలని కోరారు. అదేవిధంగా బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుటకు ప్రతి ఒక్క ఉద్యోగి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.పూర్ణ చందర్, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్,పర్సనల్ అధికారి సుధాకర్,ఎ.ఐ.టి.యు.సి. ఫిట్ కార్యదర్శి సంజీవ చారి,ఐ.ఎన్.టి.యు.సి. ఫిట్ కార్యదర్శి బాబు రావ్ ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో టెండర్ల ప్రక్రియ పూర్తి

**- వాయిదా పడిన ప్రధాన ఆదాయ వనరు సంతా...**
**- డైలీ మార్కెట్ కభేల వేలములు పూర్తి**
**- బహిరంగ వేలం నిర్వహణలో చైర్‌పర్సన్ ఎలా కూర్చుంటారు**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీకి ప్రదాన ఆదాయ వనరుగా ఉన్న డైలీ మార్కెట్, కభేల వేలం పాటల ప్రక్రియ పూర్తి అయినప్పటికి సంత వేలంలో సరైన పాట రాకపోవడంతో వాయిదా పడింది. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ శేషాంజన్‌స్వామి ఆధ్వర్యంలో వేలం పాటల ప్రక్రియను కొనసాగించారు. సదరు వేలంపాటలు నిర్వహించే సమయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొనడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ వేలం పాట సమయంలో గుత్తేదారులు సిండికేట్ అవ్వడం వల్లనే మున్సిపాలిటీ ఆదాయానికి కొంతమేరకు గండి



పడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల వెంట చిరువ్యాపారం చేసుకుంటున్న వారి వద్ద నుండి అలాగే రైతుబజార్ వ్యాపారుల నుండి పన్నులు వసూలు చేసేందుకు వీలుగా డైలీ మార్కెట్ వేలంపాటను నిర్వహించారు. 9 నెలల కాలానికి జరిగిన డైలీ మార్కెట్, కభేలా వేలంపాటలకు సుసైరాజ్, మోడెం మోహన్‌రావులు పాల్గొనగా డైలీ మార్కెట్‌ను రూ.16,35,000/- లకు, కభేలను రూ.60,000/- లకు మోడెం మోహన్‌రావు పేరున ఖరారు చేశారు. అలాగే ప్రతి వారం నిర్వహించే సంత వేలంపాటకు రూ.7,35,000/- మాత్రమే గుత్తేదారులు పాడగా ఈ వేలమును వాయిదా వేస్తున్నట్లు కమీషనర్ ప్రకటించారు. వాయిదాపడిన సంత వేలమును ఈ నెల 24వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు మున్సిపాలిటీకి రూ.10 లక్షలు దరవత్తు సొమ్ముతో పాటు రూ.35 లక్షల విలువ చేసే ఆస్తులను కూడా చూపించాల్సి ఉంటుందన్నారు. తనను కలిసిన విలేకరులతో కమీషనర్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో డైలీ మార్కెట్ రూ. 51 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్న కాంట్రాక్టర్ అనుకున్న విధంగా వసూలు చేసుకోలేకపోవడంతో మధ్యలోనే వదిలి వెళ్లారు. అయితే మున్సిపాలిటీకి చెల్లించాల్సిన సదరు పైకమునకు సంబంధించి రూ.20 లక్షలు చెల్లించడం జరిగిందని అయిన ఆ కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్లారని తెలిపారు. అలాగే కభేల వేలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.20 వేలు రాగా ప్రస్తుతం రూ.60 వేలకు కాంట్రాక్టర్ వేలమును దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లోగాని సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ను కలిసిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- ఖమ్మం జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా డిసిఎంఎస్ కార్యకలాపాలను కొత్వాల కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే సందీప్, డిసిఎంఎస్ డైరెక్టర్ కుంచారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గుర్రై రెండు పాడి గేదెలు మృతి

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – విద్యుత్ ఘాతానికి గుర్రై రెండు పాడి గేదెల మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఆనంతోగు పంచాయతీ తిర్లాపురం గ్రామంలో జరిగింది. బాధితులు పడిగ సుశీల పూసం పద్మ తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు మేత కోసం అడవికి వెళ్లి తిరిగి వచ్చే గేదెలు రాకపోవడంతో పరిసర ప్రాంతాల్లో గాలిస్తుండగా విద్యుత్ తీగ తెగి రెండు గేదెలు మృతి చెందినట్లు గమనించామని వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగిందని తెలిపారు. పాలిచ్చే పాడి గేదెలు అకస్మాత్తుగా విద్యుత్ షాక్ గుర్రై మృత్యువాత పడడంతో జీవనాధారం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ రేపు వైస్ ఎంపీపీ యేసు ఎల్లయ్య మాట్లాడుతూ బాధితులుమృత్యువాత పడిన గేదెలు పాలు అమ్ముకుని జీవిస్తున్నారని అలాంటిది విద్యుత్ ఘాతానికి గుర్రై గేదెలు మృతి చెందడంతో జీవనాధారం కరువైందని సంబంధిత విద్యుత్ శాఖ ద్వారా ఒక్కొక్క గేదెలకు రూ 50 వేలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన గేదెలను పశు వైద్యులు రోళ్ళకంటి రమేష్ బాబు పరిశీలించారు.





# కొత్తగూడెం మున్సిపాలిటీలో బిఆర్‌ఎస్ ఖాళీ....?

**– కాంగ్రెస్‌లో చేరిన 15 మంది కౌన్సిలర్లు**
**– సిపిఐలో చేరిన 5 మంది కౌన్సిలర్లు**
**– ఆరుగురు మాత్రమే బిఆర్‌ఎస్‌లో**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో బిఆర్‌ఎస్ పార్టీ పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుంది. రాష్ట్రంలో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగడంతో ఆ పార్టీలో రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నెలకొల్పింది. ఈ క్రమంలో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విజయం సాధించడంతో ఆ ప్రభావం మున్సిపాలిటీలో పడి బిఆర్‌ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగులుతుంది. నాలుగేళ్ళ క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 36 మంది కౌన్సిలర్లకు గాను 26 మంది బిఆర్‌ఎస్ పార్టీ తరపున గెలుపొందగా, ఏడుగురు సిపిఐ పార్టీ అభ్యర్థులు, ఒకరు కాంగ్రెస్, ఇద్దరు స్వతంత్రులు గెలిచారు. ఆ ఎన్నికల సమయంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న క్రమంలో కొత్తగూడెం మున్సిపాలిటీలో 26 మంది కౌన్సిలర్లను గెలుపొంది చైర్‌పర్సన్ పదవీని బిఆర్‌ఎస్ కైవసం చేసుకుంది. 6 నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ ఓటమిపాలు కావడంతో పట్టణంలోని



బిఆర్‌ఎస్ తరపున గెలుపొందిన కౌన్సిలర్లు అధికార పార్టీ కాంగ్రెస్‌లో అధికసంఖ్యలో చేరారు. అలాగే సిపిఐ పార్టీలో కూడా ఐదురుగురు కౌన్సిలర్లు చేరగా ప్రస్తుతం బిఆర్‌ఎస్ పార్టీ తరపున ఆరుగురు మాత్రమే కొనసాగుతున్నారు. ఎన్నికల సమయంలో సిపిఐ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లలో ఐదుగురు బిఆర్‌ఎస్ పార్టీలో చేరినప్పటికి ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గెలుపొందడంతో పార్టీ మారిన కౌన్సిలర్లలో నలుగురు తిరిగి సిపిఐ పార్టీలో చేరారు. భవిష్యత్తు ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ పరిస్తితి అగమ్యగోచరంగా తయారయ్యే ప్రమాదం ఏర్పడింది. ఆరుగురు కౌన్సిలర్లు బిఆర్‌ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి వర్గంలో తొలుత చేరారు. అనంతరం 9 మంది కౌన్సిలర్లు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే 25, 19, 12, 30, 17 వార్డుల కౌన్సిలర్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐ పార్టీలో చేరారు. ఇకపోతే 7, 6, 4, 35, 26, 27 వార్డుల కౌన్సిలర్లు బిఆర్‌ఎస్‌లో కొనసాగుతున్నారు. పరిస్తితిని గమనిస్తే మిగిలిన ఆరుగురు కౌన్సిలర్లలో బిఆర్‌ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లోనా... సిపిఐలోనా... చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా బిఆర్‌ఎస్ పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న వనమా వెంకటేశ్వరరావు వయసు రిత్యా పలు కార్యాక్రమాల్లో చురుకుగా పాల్గొనలేకపోవడం ఆ పార్టీకి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులున్నాయి. బిఆర్‌ఎస్ పార్టీ అధినాయకత్వం కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జిగా ఎవరిని నియమించిన ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నియోజకవర్గంలో ఆ పార్టీ పరిస్తితి మెరుగుపడే అవకాశాలు లేకుండా పోయాయి. అయితే భవిష్యత్తులో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ పొత్తు ఉంటుందా... లేదా అన్నది ప్రశ్నార్థకంగా ఉందని చెప్పక తప్పదు. రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో సిపిఐ పార్టీ పట్టు బిగించడమే కాకుండా మున్సిపల్ చైర్మన్ పదవీని కైవసం చేసుకునే దిశగా ఎమ్మెల్యే కూనంనేనితో పాటు జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్‌పాషా కూడా ఇప్పటి నుండే పావులు కదుపుతున్నారు. ఎన్నికల సమయానికి ఈ రెండు పార్టీల మధ్య సఖ్యత కుదిరేనా... లేక సిపిఐ పార్టీ అనుకున్న లక్ష్యాన్ని సాధించేనా... అన్నది వేచి చూడాల్సిందే..

# మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**-సమాన పనికి సమాన వేతనం రూ 24 వేలు ఇవ్వాలి**
**-సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.**
**- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి, సిపిఐ నాయకులు**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్వచ్ఛభారత్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథంలి కోరారు. బుధవారం మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ స్వామి కి కార్మికుల సమస్యల వివరించారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పాల్వంచ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర రేట్లు కు



అనుగుణంగా వారికొచ్చే జీతాలు సరిపోట్లేదని, సమాన పనికి సమాన వేతనం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి కార్మికుడికి ఈపీఎఫ్ ఈఎస్ఐ నగదు చెల్లించి వారికి రసీదులు అందించాలని కోరారు. స్వచ్ఛభారత్ పేరుతో ఇంటింటి చెత్త సేకరిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి మున్సిపాలిటీ నుంచి వేతనాలు చెల్లించాలని, హరితహారం పేరుతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాయకులు వివరించిన సమస్యలపై స్పందించిన కమిషనర్ స్వామి తన పరిధిలో ఉన్న సమస్యలన్నిటిని తొర్తిగతిన అమలు చేయటానికి చర్యలు చేపట్టుతున్నట్టు ఉన్నతాధికారుల పరిధిలో ఉన్న సమస్యలపై జిల్లా రాష్ట్ర అధికారులకు లేఖ ద్వారా తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, జకరయ్య లాల్ పాషా, కార్మికులు గంగపురి వెంకన్న, రమేష్, మాడుగుల ప్రసాద్, శివరామకృష్ణ, ఉప్పుగండ్ల కృష్ణ, రంగయ్య ముత్తమ్మ, సారమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి రోజు కూలి రూ. 600 చెల్లించాలి




**– అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి కనీస వేతన చట్టం ప్రకారం వ్యవసాయ కార్మికులకు రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని ఎన్నికల్లో కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన హామీలులో వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 తక్షణమే చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము జిల్లా అధ్యక్షులు నాయిని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో జరిగింది అందులో వారు పాల్గొని మాట్లాడారు వ్యవసాయ కార్మికులను ఈ దేశంలో పాలకులు పట్టించుకోవడంలేదని వ్యవసాయ కార్మికులకు ఎలాంటి చట్టాలు హక్కులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు అంతేకాకుండా వ్యవసాయ కార్మికుల పిల్లలకు ఉచిత విద్య వ్యవసాయ కార్మికులకు గృహ వసతి ఉచిత వైద్యం తదితర సౌకర్యాలను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ తో జూలై 8న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అధికారులకు మెమోరాండం ఇవ్వనున్నామని ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గోకినపల్లి ప్రభాకర్, నూప భాస్కర్, బుర్ర వెంకన్న, తెల్లం రాజు, సాయి, రమేష్, వెంకటమ్మ, వెంకటేశ్వరరావు, ముత్యాలు లింగ, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారం లో అలసత్వం ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**– తక్షణం కార్మిక సమస్యల పరిష్కారంపై సిఎం దృష్టి సారించాలి.**
**– ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**
**– సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్.**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – రాష్ట్రంలో డిసెంబర్ లో కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సమస్యల పరిష్కారం లో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని, తక్షణమే కార్మిక సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించి, ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్ షాప్ లో ఎ.జె.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత రీత్యా,ఆ ప్రభుత్వాన్ని ఓడించి,ఎన్నో హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తెచ్చారన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల సమస్యలపై అనేక హామీలను ఇచ్చారని, ఆచరణ లో మాత్రం ఏ ఒక్క హామి అమలు చేయకపోగా, కొత్త సమస్యలను సృష్టిస్తున్నారన్నారు. అనేక ఆశలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై కార్మికులు ఉన్నారని, గ్రామ పంచాయతీ కార్మికులకు గత 6 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, అంగన్వాడీ టీచర్స్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2 లక్షల రూపాయలు, ఆయాకి లక్ష రూపాయలు ఇచ్చేట్లు ఎన్నికలకు ముందు జరిగిన 28 రోజుల సమ్మెలో ఒప్పందం జరిగితే, దానికి భిన్నంగా టీచర్స్ కి లక్ష రూపాయలు,ఆయాలకు 50 వెలు మాత్రమే ఇవ్వాలని సర్క్యులర్ ఇచ్చారన్నారు. రాష్ట్రం లో ఆరు కోల్ బిడ్డింగ్ లను వేలం పాట వేయాలని, ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని మోడీ తీసుకున్న నిర్ణయం పై కాంగ్రెస్ ప్రభుత్వం నోరు విప్పడం లేదని అన్నారు.72 షెడ్యూల్ పరిశ్రమల్లో పని చేస్తున్న ఒక కోటి మంది కార్మికులకు వేతనాలు జీవో లను సవరించి, వేతనాలు పెంచాల్సింది పోయి,తగ్గిస్తూ జీవోలను ఇచ్చారని అన్నారు.ఈ చర్యాలన్నింటిని బట్టి చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక సమస్యల పరిష్కారం లో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని అర్థమవుతున్నదని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక సమస్యలపై దృష్టి పెట్టి,ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల కార్మిక సమస్యల పరిష్కారం కి పోరాటాలు చేయడమే తప్ప వేరే మార్గం లేదన్నారు. జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు,వేతనాలు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24 న కలక్టరేట్ ధర్నా జరుగుతుందని,గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21, 22 తేదీలలో స్థానిక శాసనసభ్యులకు వినతి పత్రాలు ఇవ్వాలని,ఈ నెల 25 వ తేదీన కలక్టరేట్ ధర్నా జరుగుతుందని తెలిపారు. జిల్లా వర్క్ షాప్ ప్రారంభానికి ముందు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యస్. ఏ.నబీ ప్రజా ఉద్యమాలలో మరణించిన వారికి సంతాప తీర్మానం పెట్టగా,సమావేశం మౌనం పాటించింది. ఈ వర్క్ షాప్‌లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి.అప్పారావు, పిట్టల అర్జున్, గద్దల శ్రీనివాసరావు, వెంకటమ్మ, దొడ్డ రవి కుమార్, జిల్లా కోశాధికారి జిలకర పద్మ, సహాయ కార్యదర్శులు డి.వీరన్న, సత్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల మధు, తాల్లపల్లి కృష, భూక్యా రమేష్, రాములు, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా, విఓఎ జిల్లా సహాయ కార్యదర్శి రేష్మా, గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారావు, వెంకటప్పయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి రాములు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 మహబూబాబాద్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**–గోడపత్రికల ఆవిష్కరణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య**

మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) –29 కార్మిక చట్టాలను రద్దుచేసిన మోడీ ప్రభుత్వం 2019లో నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని ఇవి కార్మికులకు అత్యంత ప్రమాద కరమైనవని నాలుగు లేబర్ కోడు లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు,సమ్మెలు నిర్వహించాయని అయినప్పటికీ మోడీ ప్రభుత్వం మొండిగా బిల్లు పాస్ చేసిందని 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా రాష్ట్రాల గొంతు విప్పాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక ప్రయోజనాల రీత్యా నాలుగు లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయబోమని ప్రకటించాలని, నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో తీర్మాణం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య డిమాండ్ చేశారు. లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయవద్దని డిమాండ్ చేస్తూ 23న మహబూబాబాద్ లో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీతారామయ్య ప్రసంగిస్తూ 1885లో 8 గంటల పనిని కార్మిక వర్గం పోరాడి సాధించిందని,ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేగా గుర్తింపు పొందని లినేడు మోడీ ప్రభుత్వం దేశంలో 12 గంటల పనిదినాన్ని తీసుకురావడం వేతనాలు, యూనియన్ పెట్టుకునే హక్కు, బోనసు,సౌకర్యాలు తదితర కార్మిక హక్కులను కాలరాచి వేస్తూ లేబర్ కోడులను తీసుకు రావడం కార్మికులకు ఉరితాడు లాంటివని అన్నారు. కేవలం యాజమాన్యాలు దోపిడి వర్గాలు ప్రధానంగా కార్పొరేట్ శక్తుల కాళ్ళ మీద పడేందుకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేసేందుకు మాత్రమే నాలుగు లేబర్ కోడులు తీసుకువచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. రాసుద్దీన్, నాయకులు, కొండపల్లి శ్రీనివాసు, రావూరి ఉపేందర్, ఏ.మహేందర్, సాయి,సాంబ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ నెట్ లను రద్దు చేయాలి. నీటి స్కాం బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్**

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – నీట్ ఫలితాలలో వచ్చిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని మెడికల్ పరీక్షలను నిర్వహించడానికి రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. నీట్ స్కాం వెలికి తీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలియజేశారు..ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ దేశంలో 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మార్చే విధంగా ఎన్ టి ఏ నిర్వహించిన ఎగ్జామ్ ఉందని దీనివలన వైద్య విద్య చదువుకోవాలని కలలు కన్న విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ స్కాం జరిగిందని ఒకవైపు చర్చ జరుగుతుండగానే పీజీ అర్హత పరీక్ష కోసం యుజిసి నిర్వహించిన నెట్ లో కూడా అనేక లోపాలు ఉండడం వలన నెట్ ను రద్దు చేశారని దీనివలన పీజీ ఎంట్రెన్స్ రాసిన విద్యార్థులు కూడా ఆందోళన గురవుతున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం తన పెత్తనాన్ని కొనసాగించడం వలన ఇలాంటి అవత అవకలు జరుగుతున్నాయని విద్యార్థుల భవిష్యత్తుని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఏ నెట్ సంస్థలు ప్రశ్నార్థకంగా మార్చాయని ఆయన విమర్శించారు. తక్షణమే సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని నీట్ స్కాం పై తగు విచారణ జరిపించాలని బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ పరీక్ష నిర్వహించడానికి రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం తన అజమాయిషీ ప్రదర్శించడం సరైనది కాదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కే సమ్మయ్య, టౌన్ కమిటీ సభ్యులు నందిపాటి రమేష్, నాయకులు నాజర్, రవి, సతీష్, రామకోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం పనులపై అశ్రద్ధ వహించదు

**– పంచాయతీలో అక్రమాలు జరిగితే చూస్తూ ఊరుకోం**

**– డిఎల్పిఓ సుధీర్ కుమార్**





పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– గ్రామపంచాయతీలలో సెక్రటరీలు సిబ్బంది పారిశుధ్య పనులపై పై అశ్రద్ధ వహించొద్దని డిఎల్పిఓ కిషోర్ కుమార్ సూచించారు. గురువారం పినపాక మండలంలో ఆయన స్థానిక ఎంపీఓ వెంకటేశ్వరరావుతో కలిసి పర్యటించారు. ముందుగా జానంపేట గ్రామపంచాయతీ చేరుకున్న ఆయన గ్రామపంచాయతీలలో అవినీతి జరిగిందని అనేక ఫిర్యాదులు రావడంతో రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులు అడిగి వివరాలు సేకరించి రికార్డు చేసుకున్నారు. గత సెక్రటరీ శ్రీనివాసరావు సైతం పిలిపించి గ్రామపంచాయతీలో పూర్తిస్థాయిలో నిధుల వివరాలను అడిగి తెలుసుకుని, ఆ నివేదికను తయారు చేసుకున్నారు. జానంపేటలో ప్రధాన రహదారిపై రోడ్డు విస్తరణ కొరకు రహదారులు ఏర్పాటు చేసుకోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు కొలత లో ఆక్రమించుకున్న దుకాణాలను తొలగించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ నుంచి ముందుగా నోటీసులు ఇవ్వాలన్నారు. అనంతరం పినపాక గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ సర్వేను పరిశీలించారు. మిషన్ భగీరథ సర్వే ఆలస్యం అవ్వడంతో వివరణ ఇవ్వాలని కోరారు. అనంతరం ఈ బయ్యారం గ్రామపంచాయతీలో డ్రైనేజీని పరిశీలించారు. ఈ బయ్యారం గ్రామంలో బస్టాండ్ సమీపంలో నీరు నిలిచి ఉంటుందని గ్రామస్తులు తెలపడంతో తక్షణమే పనులను ప్రారంభించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీరు నిలవకుండా చూడాలని ఎంపీఓను ఆదేశించారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో సైతం డ్రైనేజీ వరకు ఉన్న నిర్మాణాలను తొలగించాలని సోమవారం లోగా డ్రైనేజీ పూర్తిగా క్లీనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రోగాలు వ్యాపిస్తే దానికి బాధ్యత మనమే వహించాల్సి వస్తుందన్నారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ట్రాఫిక్ సైతం పరిశీలించారు. క్రాస్ రోడ్ లో గల ఒక చెట్టు రోడ్డుకు అడ్డం గా ఉండడంతో గ్రామసభ ఏర్పాటు చేసి తీర్మానం చేసి కలెక్టర్ కు నివేదిక పంపించి క్లియరెన్స్ తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పంచాయతీ కొలతలో ఉన్న ఆక్రమిత నిర్మాణాలను తొలగించాలన్నారు. రోడ్డు సమీపంలో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారిని తొలగించాలన్నారు. పంచాయతీ అధికారులు సూచించిన స్థలంలో పండ్ల దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీకి ముందుగా ఉన్న వారందరికీ నోటీసులు అందజేయాలన్నారు. ఉప్పాక బ్రిడ్జి వరకు రోడ్డు పనులను శుభ్రం చేయాలన్నారు.

గ్రామపంచాయతీ ప్రజలు తమ సమస్యలను డిఎల్పిఓ కు విన్నవించారు. సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న డిఎల్పిఓ ను కలిసి జానంపేట గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిని పూర్తిస్థాయిలో బయటికి తీయాలని దాని వెనుక ఎవరు ఉన్న ఉపేక్షించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జానంపేట సెక్రటరీ నాగిని, ఈ బయ్యారం సెక్రటరీ జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఈ బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం నాయకులు త్రిమూర్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో డివార్మింగ్ డే



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు డివార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం) ను నిర్వహించారు. విద్యార్ధులకు నులి పురుగుల నివారణ టాబ్లెట్లు వేశారు. స్కూల్ హెచ్ఎం, ఎం.జ్యోతి రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొల్లు పద్మ, శ్రీనగర్ కాలనీ పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ నూరి మెహరున్నీసా, టీచర్ శౌరిఇన్నయ్య, ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ (ఎస్జీఎఫ్) రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, ఏఎన్ఎం సత్యవాణి, ఆశా వర్కర్ ఝాన్సీ, కళ్యాణి, స్రవంతి, భాగ్యలక్ష్మి, యోగా గురువుగుమలాపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణంలోని చిన్నంశెట్టి బజార్లో జరిగిన దశదిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. పట్టణానికి చెందిన అల్లంశెట్టి నాగమణి, తేజ శ్రీనివాసరావులు తల్లి కొడుకులు కాగా ఇటీవల గోదావరిలో ప్రమాదవశాత్తు మునిగి మరణించారు. కాగా గురువారం వారి దశదిన కార్యక్రమం జరగ్గా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరణానికి గల కారణాలుఅడిగి తెలుసుకున్నారు. తల్లి, కుమారుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, రాంబాబు, ఎంపిటిసి వేముల భారతి తదితరులు పాల్గొన్నారు.



## పరిపూర్ణ ఆరోగ్యంతోనే లక్ష్యాలను సాధించగలం: ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–మనం పరిపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఎంచుకున్న లక్ష్యాలను సాధించగలమని కావున విద్యార్థిని, విద్యార్థులు ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా నిర్వహించిన నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారెను పాఠశాల పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అదే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను అందిస్తూ పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఉపాధ్యాయులకు యాజమాన్యానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల, తుమ్మా రాంబాబు, హెచ్ఎం హరిత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెద్దిపల్లి గుత్తి కోయ గ్రామాన్నిసందర్శించిన సిఐ సతీష్ కుమార్

మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) –మణుగూరు సిఐ సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి పెద్దిపల్లి గుత్తి కోయ గ్రామాన్ని గురువారం సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా అట్టి గ్రామంలో ఉన్న చిన్న పిల్లలకు ఆహారం,దుస్తులను అందించడం జరిగింది. అదేవిధంగా వారికి పలు సూచనలు సూచించడం జరిగింది. ఎవరైనా గ్రామానికి కొత్తవారు వచ్చిన ఎడల వారి వివరాలు అందించాలని అదేవిధంగా వారి పిల్లలను నిత్యం పాఠశాలకు పంపించాలని వారికి ఏమైనా కావాలంటే తమ ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు.



# అమ్మ పాటే జోలపాట గేయ రచయిత మిట్టపల్లి కి ఘన సన్మానం





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవల కాలంలో యూట్యూబ్లో సంచనాలు రేకెత్తిస్తున్న అమ్మ పాటే జోల పాట గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ కు గురువారం మండల కేంద్రంలో గుండాల గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. మండల కేంద్రానికి చెందిన ఎస్సై ఖమ్మం గడ్డం సతీష్ ఆహ్వానం మేరకు మిట్టపల్లి సురేందర్ గుండాల మండల కేంద్రానికి రాగా పెద్ద ఎత్తున గ్రామస్తులు, యువకులు ఆయనకు స్వాగతం పలికి భాజా భజంత్రీల నడుమ స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభకు తోడుకొని వచ్చారు. అనంతరం ఆయనకు ఘనంగా పట్టు శాలువాలతో పూల బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ గుండాల మండల ఏజెన్సీ ప్రాంతానికి తనకు 20 సంవత్సరాల విడదీయరాని అనుబంధం ఉన్నదని అన్నారు. తాను ఈ ప్రాంతంలో గత 20 సంవత్సరాల క్రితం సుమారు 75 రోజులపాటు ప్రతి గ్రామాన్ని సందర్శించి ఈ ప్రాంత ప్రజల జీవన విధానాన్ని దగ్గరగా చూసానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలోనే అనంతోగు వద్ద గలగల పారే కిన్నెరసాని నది ఒడ్డున వెన్నెల రాతిరిలో తన అమ్మను గుర్తుతెచ్చుకొని అమ్మ పాటే జోల పాట అనే పాటను రాయడం జరిగిందన్నారు. ఆ పాటను 20 సంవత్సరాల తర్వాత తెలుగు భాష రాని ఒక ముంబాయి అమ్మాయితో పాటను పాడించి యూట్యూబ్లో వీడియో రికార్డు చేసి పెట్టటం తో ఆ పాట ప్రజల మనసును దోచుకుందన్నారు. అదే క్రమంలో ఈ ప్రాంతంలో ఉన్న అడవి ప్రకృతి పై కూడా ఒక పాట రాశానని దానిని ఈ మధ్యకాలంలో వీడియో రికార్డ్ చేసి మరొకసారి ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడి నుండే యూట్యూబ్లో విడుదల చేస్తానని అన్నారు. ఈ ప్రాంతం అన్న ఇక్కడి ప్రజలన్న తనకు ఎంతో మమకారమని సతీష్ తనకు ఫోన్ చేసి ఇక్కడికి రావాలని ఆహ్వానించిన అప్పటినుండి ఈ ప్రాంతాన్ని చూడాలని తనకు అనిపించిందని ఆ టైంలో తాను కుటుంబంతో సహా మధ్యప్రదేశ్లో ఉన్నానని ఇక్కడికి రావాలన్న కుతూహలతో వెంటనే బయలుదేరి రావటం జరిగిందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల జీవన విధానం కల్మషత్వం లేని మనసు అమాయకత్వం తాను ఎప్పటికీ మర్చిపోను అని అన్నారు. అనంతరం తాను రచించిన పాటలను పాడి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, నాగరాజు, సామ్రాట్ సంజీవ్, షారోజ్ (పప్పీ), నరేష్, సంతోష్, సాగర్, పాత్రికేయులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్ సమస్యలు తలెత్తకుండా ప్రతిష్ట చర్యలు

- విద్యుత్ శాఖ ఎస్ఈ బీకంసింగ్



చంద్రుగొండ, సూర్య (మేజర్న్యూస్)-జిల్లా వ్యాప్తంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ లో ఫెయిల్యూర్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ప్రతిష్ట చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ బీకంసింగ్ తెలిపారు. గురువారం చంద్రుగొండ లోని విద్యుత్ కార్యాలయాన్ని ఎస్ఈ బికంసింగ్ ఆకస్మికంగా సందర్శించారు. మండల పరిధిలోని రెవిన్యూ సోర్స్ కలెక్షన్ల వివరాలు, గృహజ్యోతి కింద అమలవుతున్న కలెక్షన్ల వివరాలను, అలాగే సబ్ స్టేషన్ మెంటేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ట్రాన్స్ ఫార్మర్స్ ఫెయిల్యూర్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు విద్యుత్ సిబ్బంది ప్రతిష్ట చర్యలు చేపడుతున్నమన్నారు. అలాగే పెనగడప, తిప్పనపల్లి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరిగిందన్నారు. ఇప్పటికే రూ 70 లక్షలు మంజూరు అయ్యాయని దీంతో తిప్పనపల్లి, సత్యనారాయణపురం, తుంగారం, రేపల్లెవాడ, గానుగపాడు, కొంతమేర విద్యుత్ సమస్యలు తగ్గినట్టు అయిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ ప్రాంతంలో నూతనంగా సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే చంద్రుగొండ సబ్ స్టేషన్ లో రూ 20 లక్షల వ్యయంతో కొత్తగా రెండు బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడడమే విద్యుత్ శాఖ అధికారుల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఎంఎల్ నరసింహారావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ వ్యక్తీ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీపరిధిలోని 23 వార్డు కూలీలైన్‌లో అంగన్వాడి సెంటర్స్‌లో చిన్నారులకు నులి పురుగుల నివారణకు గురువారం ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతీ వ్యక్తీ వ్యక్తిగత పరిశు భ్రత ,పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి విద్యార్థులు అందరూ ఒకేసారి ఈ టాబ్లెట్ తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్స్ ప్రసన్నలక్ష్మి, గోగిరాధ రజిని, సుజాత, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ వర్కర్ దేవి, అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ కౌన్సిలర్లు ప్రతినిధి బృందం



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్ సిపిఐ కౌన్సిలర్ల ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం మున్సిపాలిటీలో నెలకొన్న మంచినీటి పారిశుధ్యం, ఇళ్ల పట్టాలు, డిఎంఎఫ్టి నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పై తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో మున్సిపాలిటీని సందర్శించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సిపిఐ కౌన్సిలర్ల ప్రతినిధి బృందం తెలిపారు. కలెక్టర్ కలిసిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, కౌన్సిలర్లు మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్ ,పోలోజు సత్యనారాయణ చారి, కొల్లపూర్ ధర్మరాజు, బండి నరసింహ ,షహేరా బేగం, విజయలక్ష్మి, సిపిఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, గద్దడ నగేష్ ,మునిగడప వెంకటేశ్వర్లు ,యూసుఫ్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 19 వార్డులో జాతీయ నూలుపురుగుల నిర్మూలన దినోత్సవం

-పాల్గొన్న వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి 19 వార్డులోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో జాతీయ నూలుపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు నూలు పురుగుల నిర్మూలన కొరకు పిల్లలకు టాబ్లెట్ వేయడం జరిగినది. యూపి హెచ్ సి సఫాయిబస్తీ డాక్టర్ భవ్య సాహితి, పాఠశాల హెచ్ఎం కుమార్, శ్రీవల్లి ,సూపర్వైజర్ శారద, ఏఎన్ఎం అన్నపూర్ణ, కవిత,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో జాతీయ నూలుపురుగుల నిర్మూలన దినోత్సవం

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ రామవరం సెక్టార్ పంజాబ్ గడ్డ ఎనిమిదో అవార్డు 11వ సెంటర్లో అంగన్వాడీ టీచర్ శైలజ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 1సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు కడుపులో నులిపురుగులు నివారణకై పిల్లలకి నులిపురుగుల టాబ్లెట్స్ ఆ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య వేయడమే జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఐని సన్మానించిన ఐఎన్టీయూసీ మాజీ నేతలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బత్తుల సత్యనారాయణ ను ఐ ఎన్ టి యు సి నాయకులు శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు సిఐగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలుపుతూ సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజలకు మంచి లా అండ్ ఆర్డర్ ను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మాజీ ఉపాధ్యక్షులు మహబూబ్, నాయకులు ఇమామ్, లాడెన్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా బరిగెల భూపేష్ ఎన్నిక.



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా బరిగెల భూపేష్ ఎన్నికైనట్లు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర తెలిపారు. గురువారం పట్టణానికి చెందిన ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు ప్రపంచ పర్యావరణ సంస్థ(డబ్ల్యూఈఓ) జిల్లా అధ్యక్షులు బరిగెల భూపేష్ అధ్యక్షతన సంస్థ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి నాయుడు, జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్ర మాట్లాడుతూ భూపేష్ లాంటి సమర్థవంతమైన పర్యావరణ ఉద్యమకారుడు నాయకత్వంలో పాఠశాల విద్యార్థుల దగ్గర్నుంచి విశ్వవిద్యాలయం వరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించి ప్రతి ఒక్కరిలో పర్యావరణ పరిరక్షణ కనీస అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి వ్యక్తి సగటున రోజుకు 15 గ్రాముల నుంచి 20 గ్రాముల ప్లాస్టిక్ వ్యర్థాలను ప్లాస్టిక్ పదార్థాలను మైక్రో ప్లాస్టిక్ ను తింటా ఉన్నారని దాని మూలంగా రోజురోజుకీ మనిషికి అనేక రకాల అనారోగ్య సమస్యలతో పుట్టుక దగ్గర నుంచి చావు దాకా మందుల మీద బతకాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి కోసం జీవిద్దాం ప్రకృతిలో జీవిద్దాం అన్న నినాదాన్ని ప్రతిరోజు పాటించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అంటే దైవాన్ని కాపాడుకోవడం దైవంతో కలిసి జీవించడమన్నారు. క్రాంతి నాయుడు, భూపేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారీ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని అందుకు జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ రంగాల ప్రముఖులు, ముఖ్యంగా సింగరేణి యాజమాన్యం, కొత్తగూడెం శాసనసభ్యులు, ప్రజా ఉద్యమాల నాయకుడు కూనంనేని సాంబశివరావు , జిల్లాకు చెందిన రాష్ట్రం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రతి ఒక్కరి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఉపేందర్ యాదవ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు సైదా బాబు, పలకాల ధర్మారావు, సామర్ల సమ్మయ్య, మొక్కల రాజశేఖర్ ,వీర్రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

– ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పోగుల కోటేశ్వర్ రావు



కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)- భావన నిర్మాణ కార్మికుల సంక్షేమంకోసం పోరాడి సాధించుకున్న సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు పాలకులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల కోటేశ్వర్ రావు డిమాండ్ చేశారు. ఈ నెల 23న సారపాకలో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా రెండో మహాసభల ప్రచారంలో భాగంగా గురువారం పోస్టాఫీస్ సెంటరులో కార్మికుల అడ్డాలో మహాసభ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కోటేశ్వర్ రావు మాట్లాడుతూ భావన సంక్షేమ చట్టంలో గుర్తింపు సంఘ ప్రతినిధులకు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేర్చడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో బోర్డులో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, కార్మికులకు సంక్షేమ చట్టం ఫలాలు అందాటలేదన్నారు. కార్మికుల అడ్డాల్లో రెస్టు షెల్టర్లు, పరిహారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలకు కార్మికులు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్సులు కంచర్ల జమాలయ్య, గెద్దాడి నగేష్, పిడుగు శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు తాటికల చంద్రమౌళి, అనుమాల రాజు,అనిషెట్టి బిక్షపతి, గుంటి మల్లేష్, చెక్క కోటేశ్వరరావు, తన్నీరు హరిబాబు, మల్లేష్, రమణయ్య తదితరులు పాలుగోన్నారు.

# పిల్లలు తప్పని సరిగా లిపురుగుల మందులను వేసుకోవాలి


– కౌన్సిలర్ సాహేరా బేగం



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల మందులను వేసుకోవాలని కౌన్సిలర్ సాహేరా బేగం అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో జాతీయ నూలుపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా వార్డులో ఉన్నటువంటి అంగన్‌వాడీ 5,6,7 కేంద్రాలలో విద్యార్థిని, విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన కొరకు పిల్లలకు టాబ్లెట్ వేయడం జరిగినది.అనంతరం ఆమె మాట్లాడుతూ నులిపురుగుల వలన పిల్లల్లో ఎదుగుదల, పోషణ విలువలు గణనీయంగా తగ్గుతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలందరూ నులిపురుగుల మందులు వేసుకునే చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రాజకుమారి, శైలజ, ఆశా వర్కర్ సుశీల, ఓ బి సరోజ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెటిపిఎస్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఇద్దరు ఆర్టిజన్ కార్మికులకు తీవ్రగాయాలు

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – మండలకేంద్రంలోని కేటీపీఎస్ డి అండ్ డి లో షార్ట్ సర్క్యూట్‌తో ఇద్దరు ఆర్టిజన్ కార్మికులకు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయాన్ని యాజమాన్యం గోప్యంగా ఉంచుతూ కార్మికులను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించే యోచనలో ఉన్నట్లు సమాచారం.



# కార్మికవర్గానికి దిక్సూచి ఏఐటీయూసీ

– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్

– జిల్లా మహాసభల ప్రచార కరపత్రాలను విడుదల చేసిన నేతలు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సూచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని సంఘం జిల్లా అధ్యక్షులు రాటి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఈ నెల 23న జరగనున్న ఏఐటీయూసీ జిల్లా ద్వితీయ మహాసభల ప్రచార కారపత్రాలని జిల్లా కమిటీ ఆవిష్కరించి విడుదల చేశారు. అనంతరం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో అయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్రానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పనివిధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెటింది ఏఐటీయూసీనేనని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న చట్టాలని ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ నాయకత్వంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో జరుగుతున్న ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కంచర్ల జమలయ్య, వి.మల్లికార్జునరావు, జి.నగేష్, జె.గట్టయ్య, రాజేశ్వర్‌రావు, నేరెళ్ల రమేష్, కొత్తూరు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.యస్.పి., ఎం.ఆర్.పి.యస్.అనుబంధ సంఘాల జిల్లా కన్వీనర్‌గా నల్లగట్ల

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఎం.యస్.పి., ఎం.ఆర్.పి.యస్.అనుబంధ సంఘాల జిల్లా కన్వీనర్‌గా నల్లగట్ల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి కోచింగ్ సెంటర్ లో జరిగిన ఎం.యస్.పి., ఎం.ఆర్.పి.యస్. అనుబంధ సంఘాల జిల్లా, రాష్ట్ర ముఖ్యనాయకులు, ఎం.యస్.పి.జిల్లా నాయకులు దాసరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నల్లగట్ల వెంకన్న మాదిగను జిల్లా కన్వీనర్ గా, కో కన్వీనర్ గా వంగూరి రాంమూర్తిలను, జిల్లా నాయకులు, మండల నాయకులు ఏకంగ్రీవంగా ఎన్నుకున్నారు. జులై 7న వరంగల్ లో కృష్ణ మాదిగ అధ్యక్షతన జరుగు “మాదిగల ఆత్మగౌరవ కవాతును” జయప్రదం చేయాలని, నియోజకవర్గ, మండల కమిటీలను వేసి, మాదిగల కవాతుకు జిల్లా నుంచి అత్యధికంగా కార్యకర్తలను తరలించాలని నాయకులు కోరారు. జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాట్లాడుతూ ఏకంగ్రీవంగా ఎన్నిక చేసినందుకు ప్రజా సమస్యల, ఆత్మగౌరవ యుద్ధ నౌక మందా.కృష్ణకి, ఎం.యస్.పి., ఎం.ఆర్.పి.యస్ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపినారు. మాదిగల ఆత్మగౌరవ కవాతు సభను విజయవంతం చేయటానికి కృషి చేస్తానని తెలిపినారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి.సోమయ్య,బోయ.జగన్నాథం,ఎం.యస్.పి., ఎం.ఆర్.పి.యస్.జిల్లా నాయకులు చెంగల గురునాధం, మెంతేన వసంతరావు, ఇస్సంపల్లి కృష్ణ, అలవాల రాజా, మేకల లత, తెల్లం సమక్క, బోయల్ల వెంకటేశ్వర్లు, దాసరి సారథి, మెంతన ప్రభాకర్, వల్లెపొగు వెంకటేశ్వర్లు, పిడియాల వెంకటేశ్వర్లు, కాకటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# రూ.26వేల కనీస వేతనాల అమలుకోసం ఉద్యమించాలి

–ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య

కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)- ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు వర్కర్లకు రూ.26వేల కనీస వేతనాల అమలుకోసం ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. ఈ నెల 23న సారపాకలో జరగనున్న ఏఐటీయూసీ జిల్లా ద్వతీయ మహాసభల ప్రచారంలో భాగంగా గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడంలేదని, ఇచ్చే అరకొర వేతనాలు సకాలంలో చెల్లించే పరిస్థితి లేకుండా పోతోందని అన్నారు. పనిభద్రత, క్రమబద్దీకరణ, కనీస వేతనాల అమలుకోసం నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది ఐక్యంగా ఉద్యమించాలని, ఈ నేపథ్యంలో జరుగుతున్న జిల్లా మహాసభలు ఉద్యమాలు నాంది పలకనున్నాయని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్, సిబ్బంది నాగరాజు, ఉమ, శివ, లలిత, భారతి, రమేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ తృతీయ మహాసభల్లో సీనియర్ జర్నలిస్టు బాబురావుకు సన్మానం



కొణిజర్ల జూన్ 20 సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర తృతీయ మహాసభలో సందర్భంగా ముగింపు సభలో సీనియర్ జర్నలిస్టు ఆ సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం బాబురావును సంఘం జాతీయ రాష్ట్ర నేతలు గురువారం సాల్వతో సత్కరించి మెమొంటోను అందజేశారు.ఖమ్మం పట్టణంలో రెండు రోజులపాటు జరిగినటువంటి రాష్ట్ర తృతీయమహాసభల సందర్భంగా నిర్వహించినటువంటి బాధ్యతలకు గాను అభినందించి బాబురావును యూనియన్ జాతీయ మాజీ అధ్యక్షులు ఎస్ఎం చిన్న హ,తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె విరాహత్ అలీ,ప్రధాన కార్యదర్శి కె రామనారాయణ ప్రముఖ జర్నలిస్ట్ యూనియన్ నేతలు మైస పాపారావు వేణుగోపాల్ ఏనుగు వెంకటేశ్వర్లు సిహెచ్ శ్రీనివాసరావు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నేతలు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

## బీఎస్పీ పార్టీ విస్తరణ కొరకు కృషి చేయాలి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

బి ఎస్ పి పార్టీ విస్తరణ కొరకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు గురువారం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామం లో జరిగిన ముఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ తెలంగాణ రాష్ట్ర%శ్% లో కాన్షీరామ్ పని విధానం తో బి.ఎస్.పి పార్టీ ని నిర్మాణం చేయాలని, ప్రభుత్వ రంగాలలో, రాజకీయ వాటా, జనాభా ప్రాతిపదికన బహుజనులకు దక్కాలి అనే నినాదంతో అలాగే తెలంగాణ రాష్ట్రంలో జరిగే ప్రభుత్వ తప్పిదాలను గుర్తించి భవిష్యత్తులో వాటిని ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యం చేయడమే మన విధానం కావాలి ముఖ్య నాయకులు చర్చించడం జరిగింది. పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరావు గారు, అసెంబ్లీ నాయకులు కొమ్ము.పూలే, మండల నాయకులు, మట్టే బాలరాజు, నాగరాజు ,పోలెపొంగు.నాగరాజు, పోలే పొంగు. గోపి, పోలే పొంగు శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణకు కృషి చేయాలి



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

నులి పురుగుల నివారణకు అందరు కృషి చేయాలని తహసిల్దార్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చందన, డాక్టర్ శిరీష పిలుపునిచ్చారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినం లో భాగంగా కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల లలో ఉన్న పిల్లలకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి, సిహెచ్ఓ సుధారాణి, హెచ్ ఈ ఓ దూప్ సింగ్, హెల్త్ అసిస్టెంట్ తిరుమలయ్య ఏఎన్ఎంలు, ఆశలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ దినోత్సవం

### -కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో
### -నులిపురుగుల నివారణ దినోత్సవం



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలయపాలెంలో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా వైద్యాశాఖ అధికారులు నులి పురుగుల నివారణ కై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పాల్గొని విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నులి పురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఏటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల కు ప్రతి ఒకరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఏమైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి కూడా అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కలిగించాలని, గ్రామాల్లో తెలియలి, అని అన్నారు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాల్లో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రి,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ కే.రమా కుమారి వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## సాంఘిక సంస్థ,సౌత్ ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో

### -చెరువుమాదారంలో కుట్టు శిక్షణ కేంద్రం ను ప్రారంభించిన
### -ఖమ్మం పీఠాధిపతులు, -మహిళలు ఆర్థికస్వాలంభన సాధించాలి, -ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలని ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్ సూచించారు. మండలం లోని చెరువుమాధారం లో ఏపీ లోని సాంఘిక సంస్థ మరియు సౌత్ ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మహిళలు చేతి వృత్తులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టైలరింగ్ ద్వారా స్వశక్తి తో ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించటం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులు మారుతాయని అన్నారు. సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రం ను వినియోగించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సౌత్ ఇండియన్ బాక్ డీజీఎం శశిధర్.సంస్థ కార్యదర్శి ప్రసాద్,బ్రాంచెస్ కరుణగిరి బ్రాంచ్ మేనేజర్ మణికంఠ శర్మ,ఫాదర్ ఫ్రాంచెస్,కొమ్ము ఆంటోనీ, జయరాజు విజయ్ మహిళా ప్రతినిధులు, యువతి,యువకులు శిక్షణ పొందుతున్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్‌లో డిప్యూటీ సీఎం 'భట్టి'కి ఘన స్వాగతం



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కు బోనకల్ లో మండల కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గురువారం చింతకాని మండలంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు వెళ్తుండగా టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. మల్లు భట్టి విక్రమార్క మండల కాంగ్రెస్ నాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. బోనకల్ మండలంలో అర్హులైన జర్నలిస్టులందరూ గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు, ఇళ్లు, హెల్త్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇల్లు, హెల్త్ కార్డులు వచ్చే విధంగా కృషి చేయాలని సీనియర్ పాత్రికేయులు తేనె వెంకటేశ్వర్లు, రేగళ్ల శ్రీనివాసరావు లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. ఇట్టి విషయంపై ఆయన మాట్లాడుతూ త్వరలోనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు పలు సమస్యలను ఆయనకు తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య భద్రునాయక్, మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, మండల రైతు సంఘం నాయకులు నల్లమోతు సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ నాయకులు ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం పశువుల సంత వేలం పాట వాయిదా




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరుగాంచిన పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను అధికారులు వాయిదా వేశారు. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాట 9 నెలలకు గురువారం నిర్వహించారు. ముందుగా కనీస మద్దతు ధర ప్రకటించకుండా వేలం పాట ప్రారంభించడంతో పదివేల రూపాయలు నుండి ప్రారంభమైన వేలంపాట ఒక కోటి 30 లక్షలకు భూక్యా వీరన్న పాడారు. కనీస ప్రభుత్వ మద్దతు ధర ఒక కోటి 84 లక్షల 70,646 రూపాయలు రాలేదని అధికారులు సంత వేలం పాటను వాయిదా వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ సీఈవో టీ నాగలక్ష్మి, ఎంపీడీవో జి రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, రఘునాధపాలెం మండలాల పంచా యతీ ఆఫీసర్లు జీవి నారాయణ, రాజారావు, శ్రీనివాస్ రెడ్డి, కొమినేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రూ, మండలంలోని వివిధ పంచాయతీల కార్యదర్శులు అనిల్ కుమార్, రాజేష్ ,సురేష్ ,రమేష్, శివ కోటేష్, బూడిదంపాడు కార్యదర్శి వెంకటేశ్వర్లు పలువురు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

---

# చిన్నారుల ఎదుగుదలకు నులిపురుగులు ఆటంకం

### -నులిపురుగులు నివారణతోనే చిన్నారులు ఆరోగ్యం

### -అంగన్వాడీ, ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కళాశాల లలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

చిన్నారుల ఎదుగుదలకు నులిపురుగులు ఆటంకమని, నులిపురుగుల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని బోనకల్ తహసీల్దార్ పున్నం చందర్ పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రమైన బోనకల్ తోపాటు అన్ని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో పిల్లలకు నులి పురుగుల నివారణ మందులను ఉచితంగా చేశారు. బోనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తహశీల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని, పిల్లలకు భోజనం తినే ముందు చేతులు కడుక్కునే అలవాటు చేయాలని సూచించారు. ఆకలి మందగించడం పిల్లల్లో ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల కావచ్చునన్నారు. నులిపురుగుల కారణంగా చిన్నారులు అనేక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ ఉంటారని నివారణకు పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి మాట్లాడుతూ నులిపురు గుల వల్ల చిన్నారులు రక్తహీనతకు గురికావడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు ఆటం కంగా మారుతాయని, ఆహారం సహించక పోవడం, ఆకలి ఉండక వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుం దన్నారు. నులిపురుగుల నివార ణతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటా రన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకో వాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, సామాజిక ఆరోగ్య అధికారి పెద్దినేని శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశాలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో కుట్టు మిషన్ వితరణ



**వైరా.సూర్యమేజర్ న్యూస్ః-**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి ఆద్వర్యం లో లయన్ గంగవరపు కిషన్ రాయ్ పుట్టినరోజు సందర్భంగా వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు మణి కి కుట్టు మిషన్ అందించారు.ఈ కార్యక్రమము లో జియంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు మాట్లాడుతూ కుట్టు మిషన్ అందించటం ద్వారా మహిళలకు జీవనుపాది కలుగుతుంది అని తెలిపారు.ఈకార్యక్రమము లో ఆర్సీ లగడపాటి ప్రభాకరరావు తోటకూర శ్రీకాంత్ వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి అక్షర శిరి చిన్న శ్రీను పాల్గొన్నారు.

# స్నేహితుని జ్ఞాపకార్ధం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిదిలోని బేతుపల్లి గ్రామంలో గల ప్రైమరీ స్కూల్ లోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు,పెన్సిల్స్, ఫ్యాడ్స్ ను స్నేహితుడు ఇసంపల్లి మోహన్ రావు జ్ఞాపకార్థం బిజేపి మండల అద్యక్షుడు పాలకొల్లు శ్రీను, నల్లంటి శ్రీనివాస్ లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మోహన్ రావు చదువులో ముందుండేవాడని, అనునిత్యం పుస్తకాలు చదువుతూ మంచి మార్కులు సాధించేవాడని,ఉన్నత చదువులు చదివి బీటెక్ కెమికల్ ఇంజనీరుగా ఉత్తీర్ణుడై హైదరాబాదులో గల ఓ ఎం.ఎన్.సీ కంపెనీలో ఉద్యోగం సాదించి మంచిగా స్థిరపడుతున్న విధివక్రించి మృత్యువాతపడ్డాడని ఆయన జ్ఞాపకాల మదిలో స్మరించుకుంటూ అతని ఆశయ సాధనలో విద్యార్థులు ముందుకు సాగాలని కోరుతూ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.

# పట్ల ప్రభాకర్ భౌతికయానికి నివాళులర్పించిన మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్**

తిరుమలాయపాలెం మండలం లోని మాదిరిపూరం గ్రామంలో పట్ల ప్రభాకర్ నిన్న సాయంత్రం గుండెపోటుతో దేవుని సన్నిధిలో నిద్రించెను విషయం తెలుసుకున్న మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ మాదిరిపురం గ్రామానికి వెళ్లి కీర్తి శేషులు పట్ల ప్రభాకర్ భౌతికయానికి కి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనోధైర్యాన్ని ఇచ్చినారు. ఈ కార్యక్రమములో మాల మహానాడు సీనియర్ నాయకుడు గుంతెటి వీరభద్రం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజులతోపాటు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్స్ దాసరి శ్రీనివాస్ పాలపాటి మిన్ను మెట్టు వెంకటేశ్వర్లు గొడిశాల వీరయ్య గార్లతొ పాటు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది. మరియు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో గండమల్ల ఉపేందర్ అనే వ్యక్తి అకాల మరణించడంతో బచ్చోడు గ్రామం వెళ్లి గండమల్ల ఉపేందర్ కు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చినారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేత



**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్.....**

రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ సమా చారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులను కూసుమంచి తహసీల్దార్ సురేష్ కుమార్ అందజేశారు. బుధవారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన కల్యాణిలక్ష్మి, షాద్ ముబారక్ పథకం చెక్కుల పంపిణి కార్యక్రమానికి హాజరైన మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొంతమంది లబ్దిదారులకు అందజేయగా, ఈ మేరకు జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కత్తి వినోదం తండ్రి వెంకన్న, చెన్నా స్వర్ణ తల్లి అరుణ లకు కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు కాగా గురువారం కూసుమంచి రెవెన్యూ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కల్యాణలక్ష్మి చెక్కులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంట్ర అంజయ్య, జీళ్ళచెరువు గ్రామశాఖ అధ్యక్షుడు కత్తి శ్యామ్, చెన్నా వీరభద్రం, ఆర్ఐ రాము, సర్వేయర్ రవి, ఉపేందర్ పాల్గొన్నారు.

# నులిపురుగులను నిర్మూలించి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### - ఎంపీటీసీ సభ్యులు కొండూరు కిరణ్ కుమార్



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 20 :**

జాతీయ నులిపురుగుల నిర్మలనా దినోత్సవం సందర్భంగా పట్టణంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు కొండూరి కిరణ్ కుమార్ పలు విద్యా సంస్థల్లో ఆయన హాజరై ప్రభత్వ వైద్య సిబ్బంది తో కలిసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ,ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థలలోని 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది. కాభట్టి పిల్లలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాలని కాపాడుకోవాలని వారు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ పద్మ , ఏ యన్ యం రజినీ ఆశాలు, సమాధానం,వసంత,మైసమ్మ, కుమారి, మాజీ అంగన్ వాడి కార్య కర్తలు,ఎస్ డి ఎస్ సభ్యులు అనిల్,రాంబాబు,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం 21 జూన్ 2024

# మత్స్య రైతులకు శిక్షణా తరగతులు ప్రారంభం....

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**

పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న “రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్-అధునాతన సాంకేతిక పరిజ్ఞానం “ అను అంశంపై 3 రోజుల పాటు నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ,సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు.గురువారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ బ్యాంక్ మేనేజర్, పాలేరు, ఖమ్మం జిల్లా, జి. రమేష్ మాట్లాడుతూ, మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ ,రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్ - అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ



కార్యక్రమాన్ని తెలంగాణ మత్స్యకారులందరూ సద్వినియోగ పరుచుకో గలరని కోరారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ, “రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్” యొక్క భవిష్యత్తు ప్రాముఖ్యత, లాభ నష్టా మేలైన యాజమాన్య పద్ధతుల గురించి క్లుప్తంగా వివరించారు, అదేవిధంగా ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని తెలంగాణ మత్స్య రైతులు అవగాహన పరుచుకుని తమ చేపల పెంపకంలో మంచి విజయాలు సాధించాలని కోరారు.బి.రవీందర్ మత్స్య శాస్త్రవేత్ మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి మరియు రీసర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స్ యొక్క ప్రజెంట్ స్టేటస్ ను గురించి షెడ్యూల్డ్ కులాల మత్స రైతులకు సంక్షిప్తంగా వివరించారు.

# జర్నలిస్టులకు 23 ఎకరాల స్థలం కేటాయిస్తాం

**-వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా.**

**-జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్.**

**-టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) నేతలకు హామీ.**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ బ్యూరో జూన్ 20**



ఖమ్మంలో ని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం 23 ఎకరాల స్థలాన్ని కేటాయించి.వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు.ఖమ్మంలోని కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గురువారం కలెక్టర్ ను అభినందించేందుకు వెళ్లిన.టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ప్రతినిధి బృందానికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.ఎట్టి పరిస్థితుల్లో ఈసమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు.జీఓ నెంబర్ 147 ప్రకారం ప్రభుత్వం 23 ఎకరాల 2 గుంటల భూమిని కేటాయించిందని ఆయన పేర్కొన్నారు.అందులో 8 ఎకరాల భూమి అత్యధిక మార్కెట్ విలువ కలిగి ఉన్నందున ప్రత్యేమ్నాయ భూమిని పరిశీలిస్తున్నామన్నారు. ఆర్డీవో,తహసీల్దార్ లు.సర్వేయర్ లతో చర్చిస్తున్నట్లు తెలిపారు.అదే ప్రాంతంలో మరో రెండు సర్వే నెంబర్ లలోని భూమి కి మార్కెట్ వ్యాల్యూ తక్కువగా ఉన్న.8 ఎకరాల భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు.23 ఎకరాల భూమిని ఏకకాలంలో జర్నలిస్టులకు భూమి కేటాయిస్తామని తెలిపారు. నూతన కలెక్టర్ గా మొదటి ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.మరో 20 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువను పెంచే అవకాశం ఉన్నందున ఈసమస్యను వేగవంతం గా పరిష్కరించనున్నట్లు తెలిపారు.కలెక్టర్ ను కలిసిన వారిలో టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్)జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి,ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,జి.ప్రశాంత్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అమరవరవు కోటేశ్వరరావు, ముత్యాల కోటేశ్వరరావు,టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్,ఉపాధ్యక్షులు దుంపల భాస్కర్,మందుల ఉపేందర్,అడేపు ఉపేందర్,టెంజూటౌన్ అధ్యక్షులు ఎలమందల జగదీష్,ఉపాధ్యక్షులు నరాని సాయి,సాయి కార్తీక్,గువ్వల రాజు,గణేష్,వీడియో జర్నలిస్టు సంఘం నాయకులు సాక్షి సతీష్,భూక్య గణేష్,కల్లూరి గణేష్,లంక సునీల్,దేవేందర్,ఖమ్మం ప్రెస్ క్లబ్ నేతలు తోట గణేష్,వెంపటి నాయుడు,మోదుగు శ్రీధర్,ఫోటోగ్రాఫర్స్ సాక్షి రాజు,వల్లభనేని రవి తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న హిందూ స్మశాన వాటిక భూమిని రక్షించండి: తురక నారాయణ

**-మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయలి..అధికారులు చొరవ చూపాలి...**

**-సింగరేణి స్మశాన వాటిక కబ్జా భూమి... గత పాలకుల నిర్లక్ష్యమా? అధికారుల అలసత్వామా?**

**-కబ్జాకు గురవుతున్న హిందూ స్మశాన వాటిక భూమిని కాపాడాలని.. వినతి పత్రం, -గ్రామ మండల అధికారుల నిర్లక్ష్యమే ఈ స్మశాన వాటిక భూమి కబ్జా!?**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్20) సింగరేణి గ్రామంలోని హిందూ స్మశాన వాటిక కబ్జాకు గురైందని తహశీల్దార్ సంపత్ కుమార్కు గురువారం సింగరేణి గ్రామ నివాసి తురక నారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా సింగరేణి మండల కేంద్రంలో హిందూ స్మశాన వాటికకు కేటాయించిన భూమిని కబ్జా కు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటిక భూమిని కబ్జాకు గురవ్రుతున్న భూమిని రక్షించాలని, సింగరేణి స్మశాన వాటిక కబ్జా భూమి... గత పాలకుల నిర్లక్ష్యమా? అధికారుల అలసత్వామా?



**కబ్జాకు గురవుతున్న హిందూ స్మశాన వాటిక భూమిని కాపాడాలని.. వినతి పత్రం**

గ్రామ మండల అధికారుల నిర్లక్ష్యమే ఈ స్మశాన వాటిక భూమి కబ్జా!?హిందూ స్మశాన వాటికకు ప్రభుత్వం సంపూర్ణ సర్వే చేయించి హద్దులు కేటాయించాలని అధికారికి తెలియజేశారు.హిందూ స్మశాన వాటిక తెలంగాణ రాష్ట్రలో గత పాలకులు హిందూ స్మశాన వాటిక దహన సంస్కారాల కోసం రేకుల నిర్మాణం చేసిన స్మశాన వాటికకు,నిర్మాణ లోపాలతో కూలిపో వటానికి చివరి దశకు






చేరాయని,దహన సంస్కారాల అనంతరం కనీసం దుస్తులు మార్చుకొని పరిస్థితి లేదని వెంటనే మౌలిక వసతులు కల్పించాలని కోరారు.గదులకు కనీసం పైకప్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు హద్దులు కేటాయించి, మౌలిక వసతులు కల్పిస్తూ పరిరక్షణ చర్యలు చేపట్టాలని తహశీల్దార్ను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నివాసులు తురక నారాయణ,పేరెని వెంకటేశ్వర్లు,టి.రాంబాబు, నాగేశ్వరరావు పి కోటేశ్వరరావు,రామారావు రవి, పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు.......



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

మండలం పరిధిలోని తిమ్మినేని పాలెం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్ అబ్దుల్ నబి.ఎంపీపీ కోపురి పూర్ణయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు షేక్ మీరా సాహెబ్. చిర్ర రామారావు. సిలివేరి వెంకన్న. దేశ బోయిన సురేష్. సోమ గాని నవీన్. తెల్ల గొర్ల రామలింగేశ్వరరావు. షేక్ జానీ పీరా తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వీరిని మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మదుపల్లి భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తిమ్మినేని పాలెం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్20)మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు గురువారం సింగరేణి మండల వైద్యాధికారి సురేష్ అధ్యక్షతన నుల్లి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీలో ఎంపీపీ శకుంతల పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్యశాఖ ఉచితంగా అందిస్తుందని విద్యార్థిని విద్యార్థులు తప్పక వేసుకోవాలని అన్నారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో,అంగన్ వాడి కేంద్రాలలో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారని వైద్య శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు,సూపర్డెంట్ కమల గ్రేస్,పద్మ, సూర్యం,ఏఎన్ఎం శ్యామల, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# నూతన పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధన. సిడిపిఓ కమల ప్రియ



ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నూతన పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాబోధనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఐసీడిసి సిడిపిఓ చావా.కమలప్రియ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్లో గురువారం నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్ పైన మాస్టర్ ట్రైని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. షకీరా, మహిళా ప్రాంగణ ఇన్స్ట్రక్టర్ హిమబిందు, బ్లాక్ కోఆర్డినేటర్ షామిలి నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ చావా కమల ప్రియ పాల్గొని ఆమె మాట్లాడుతూ 20204 -25 విద్యా సంవత్సరం నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో నవీకరించిన విద్యా విధానంలో చిన్నారులకు బోధన చేయడం జరుగుతుందని ఈ నవీకరణ విధానంపై అన్ని ప్రాజెక్టుల నుంచి ఒక్కొక్క సూపర్వైజర్ శిక్షణ తీసుకొని వచ్చారని వారి ద్వారా ప్రాజెక్టులోని మిగిలిన సూపర్వైజర్స్,అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. చిన్నారులకు బాల్యం నుంచే చిన్నారులకు మంచి శిక్షణ ఇవ్వాలని పూర్వ ప్రాథమిక వయసులో అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు పిల్లలకు వివిధ నైపుణ్యాలు నేర్పించడం వలన పిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాని అభిప్రాయం వ్యక్తం చేశారు.అంగన్వాడి కేంద్రాల బలోపేతం చేయడానికి క్రమశిక్షణ, ఆటపాటలతో నవీకరించిన విద్యా బోధన చేయడంతో పాటు వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని , ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని తల్లులందరు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ఉషారాణి, సూపర్వైజర్లు సంధ్యారాణి, అరుణ,జ్యోతి,సువర్చల, సావిత్రి,రాజకుమారి, లక్ష్మీ,అమ్మన్ రాజా,విజయలక్ష్మి,గీత అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై ప్రజావేదిక






వైరా.సూర్యమేజర్ న్యూస్:-

వైరా ఎంపీడీవో కార్యాలయంలో వైరా మండలంలో నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డిఆర్డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష సామాజిక తనిఖీ ఆడిట్ అధికారులు పాల్గొన్నారు మండలంలోని 20 గ్రామాలలో ఉపాధి హామీ పనులలో జరిగిన అభివృద్ధిపై సోషల్ ఆడిట్ అధికారులు మండల స్థాయిలో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా డిఆర్డిఏ అడిషనల్ పిడి శిరీష గ్రామాల వారీగా జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించామని అన్నారు వాటితో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాలు వైకుంఠధామాలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు ప్రభుత్వం అందించే పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజల వినియోగించుకోవాలని కోరారు ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గ్రామ పంచాయతీ కార్యదర్శులు పలు శాఖల అధికారులు సోషల్ ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కొరకు ఉద్యమాలు

**-సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరాం నాయక్,జిల్లా కార్యదర్శి భుక్యా వీరభద్రం పిలుపు.**

**-గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం**



వైరా.సూర్యమేజర్ న్యూస్:-

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కొరకు త్వరలో రాష్ట్రస్థాయి ఉద్యమాలను నిర్వహిస్తామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్ నాయక్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని పరుచూరి ఫంక్షన్ హాల్ నందు గురువారం బానోత్ బాలాజీ అధ్యక్షతన గిరిజన సంఘం రాష్ట్రస్థాయి ప్రాంతీయ శిక్షణా తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. సంఘం జెండాను సీనియర్ నాయకులు గుగులోత్ పంతు నాయక్ ఆవిష్కరించారు. అమరజీవి గుగులోతు ధర్మా నాయక్, భూక్యా జగ్యి నాయక్ లకు సంతాపం ప్రకటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ తరగతులకు ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్ నాయక్, ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్.శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గతంలో అనుసరించిన గిరిజన వ్యతిరేక విధానాల వల్ల అత్యధిక గిరిజన పార్లమెంటు స్థానాల్లో గిరిజనులు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023ను ఉపసంహరించుకోవాలని, తెలంగాణలో ఏర్పాటుచేసిన గిరిజన యూనివర్సిటీలో 80% రిజర్వేషన్లు గిరిజనుల కేటాయిస్తూ పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని, తెలంగాణలో గిరిజనులకు 6 నుండి 10 శాతానికి పెంచిన రిజర్వేషన్ జీవో 33ను 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు కార్యాచరణ చేపట్టడానికి తక్షణం గిరిజన శాఖ మంత్రిని నియమించాలని, లేకపోతే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మైదాన ప్రాంతం జిల్లాల్లో ఐటీడీఏలను ఏర్పాటు చేయాలని, ట్రైకార్ సంస్థను మూడు కార్పోరేషన్లుగా విభజిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రకారం విధివిధానాలు రూపొందించి గిరిజన నిరుద్యోగులు పెట్టుకున్న దరఖాస్తులన్నింటికి 90 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని, తండాల గ్రామ పంచాయతీలకు రెవెన్యూ హోదా ఇవ్వడం తోపాటు తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్లపై త్వరలోనే అన్ని గిరిజన సంఘాలతో కలిసి ఐక్య కార్యాచరణ చేపడతామని తెలిపారు. భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న పోడు భూముల హక్కు పత్రాలను పంపిణీ చేయడానికి కార్యాచరణ రూపొందించాలని, పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనులపై దాడులు ఆపాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. శిక్షణ తరగతుల సందర్భంగా గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గూగులోత్ ధర్మా నాయక్, భూక్యా జగ్యా నాయకులకు హాజరైన ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బానోత్ బన్సీలాల్, భూక్యా జ్యోతి, భూక్యా కృష్ణ నాయక్, వాంకుడోత్ అమర్ సింగ్, కునుసోత్ షణ్ముఖ్, భానోత్ వెంకన్న, మాళోత్ కిషన్, గుగులోత్ వంతు నాయక్, భూక్య శ్రీనివాస నాయక్, బానోతు మధు, భూక్యా విజయ, ఎస్ అశ్వని, భూక్య కృష్ణ, బానోత్ హరిచంద్, అజ్మీర శోభన్ నాయక్, బానోత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిర నిర్మాణానికి విరాళం

**-రూ. 1 లక్షలు అందించిన తోట కుటుంబం**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

సాయి మందిర నిర్మాణానికి తోటవారి కుటుంబం గురువారం రూ.1 లక్షలు విరాళంగా అందించారు. పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సాయి సేవా ఆశ్రమం గోపురం నిర్మాణానికి యడ్ల బంజర్ గ్రామానికి చెందిన తోట గోపయ్య, భాగ్యమ్మ దంపతుల కుమారుడు తోట వెంకయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు తోట వెంకట రామారావు, తోట కిరణ్ లు రూ. 1 లక్షలు నగదుని మందిర నిర్వాహకులకు అందజేశారు. గ్రామ పెద్దలు యడ్ల సుబ్బారావు, వేణుబాబు, గోపిశెట్టి సుబ్బారావుల సమక్షంలో మందిర నిర్వాహకులు జిల్లెల్ల ప్రసాద్,సీతారత్నం, చైతన్యలకు సాయి ఆశ్రమ మందిరానికి తమ వంతు సాయంగా ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా సహకరించాలని కోరారు. సద్గురు సాయి నాధుని జీవితం ఆజన్మాంతం సేవా భావంతోనే గడిచిందని సాయి నాధుని బోధనలు, జీవితం, ప్రాణకోటికి ఆదర్శప్రాయం అన్నారు. తోటి వారికి సేవ చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో జీవించడంలో కలిగే అనుభూతి గొప్పదన్నారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోపిశెట్టి వెంకటేశ్వర రావు, జంప శ్రీను, జంప హరీష్, గోపిశెట్టి శివ బాబు, జోగు శ్రీనివాసరావు, దత్త కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితం

**-మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ్ కుమార్**




నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

చిన్నారులలో నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితం ను అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.మండలం లోని వివిధ గ్రామాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యకక్రమం ను విజయవంతంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా 6477 మంది చిన్నారుల ను గుర్తించి నివారణ మాత్రలను అందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించేందుకు తల్లిదండ్రులు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.19 ఏళ్ల పిల్లల వరకు నులి పురుగుల నివారణ మాత్రలను అందించనున్నట్లు పేర్కొన్నారు.నేలకొండపల్లి లో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,ఎంపీపీ వజ్జా రమ్య తదితరులు పాల్గొన్నారు. కోనాయిగూడెం లో ఏఎన్ఎం పద్మ,పాఠశాల ప్రదానోపాద్యాయులు పెది జగన్నాదం,భవాని తదితరులు పాల్గొన్నారు.